RNI : TGTEL/25/A1015

# నేటి సత్యం

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    ఎడిటర్ : టి రామకృష్ణ    సంపుటి : 01    సంచిక : 143  గురువారం 12-6-2025

విలేకరులు కావలెను

నేటి సత్యం పేపర్లో. పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

- కేబినెట్ నిర్ణయం మేరకే నిర్మాణాలు సాంకేతిక అంశాలన్నీ ఇంజినీర్లే చూసుకున్నారు
- బ్యారేజీలలో నీటి నిల్వ నిర్ణయం ఇంజినీర్లదే
- వ్యాప్కోస్ డిపిఆర్ మేరకే రీ డిజైనింగ్ జరిగింది
- కాళేశ్వరం కమిషన్ ఎదుట బిఆర్ఎస్ అధినేత కెసిఆర్
- వాంగ్మూలం 18 ప్రశ్నలు సంధించిన జస్టిస్ ఘోష్ 50 నిమిషాల పాటు విచారణ
- ప్రాజెక్టు పిపిపి బుక్‌లెట్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ రికార్డులను సమర్పించిన మాజీ సిఎం
- కెసిఆర్ విజ్ఞప్తి మేరకు వన్ టు వన్ విచారణ

# కాళేశ్వరానికి అన్ని అనుమతులు



హైదరాబాద్ : జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం జుడిషియల్ కమిషన్ ఎదుట మాజీ సిఎం,బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌సోమవారం విచారణకు హాజరయ్యారు. కమిషన్ ముందు ఒక మాజీ సిఎం స్థాయి నేత హాజరుకావడం చాలా అరుదైన ఘట్టం. కాగా, ఈ కమిషన్ ఎదుట విచారణలో భాగంగా 115 వ సాక్షిగా కెసిఆర్ హాజరయ్యారు. దాదాపు యాబై నిమిషాల పాటు జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కెసిఆర్‌ను వన్ టు వన్ గా విచారించింది. తొలుత తనకు అనారోగ్యం కారణంగా కమిషన్ కోర్టు హాల్‌లో వన్ టు వన్ విచారణకు అనుమతించాలని కెసిఆర్ కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. దాంతో అప్పటి వరకు కోర్టు హాలులో ఉన్న మీడి యా ప్రతినిధులు, కెసిఆర్ న్యాయవాదులు వెలుపలికి వెళ్లాలని కమిషన్ ఆదేశించింది. కోర్టు హాలులో జస్టిస్ పిసిఘోష్, ఆయన సహాయకుడు, మాజీ సిఎం కెసిఆర్, మరో ఇద్దరు నీటిపారుదల శాఖ అధికారులు మాత్రమే ఉన్నారు.

2



# కీలక డాక్యుమెంట్లు బయటపెడతా

- రెండురోజుల్లో అన్ని వివరాలు వెల్లడిస్తానని స్పష్టీకరణ మంత్రులశాఖల కేటాయింపుపై చర్చకు ఢిల్లీకి రాలేదు
- నేను అధికారంలోఉన్నంత వరకు కెసిఆర్ కుటుంబానికి కాంగ్రెస్‌లోకి నో ఎంట్రీ
- కవిత కొత్త పార్టీ పెట్టుకుంటుందేమో.. కాంగ్రెస్‌లో ఎందుకుచేరుతుంది?
- కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి విఫలమయ్యారు
- రాష్ట్రానికి ఆయన ఒక్క ప్రాజెక్టు తేలేదు ఢిల్లీలో విలేకరులతోముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిట్‌చాట్

2లో

## నైపుణ్యాల రాజధాని సెమీకండక్టర్ల తయారీ, డిజైనింగ్‌లో యువతకు శిక్షణ

- 2030 నాటికి 10వేల మందికిశిక్షణ ఇచ్చేందుకు స్ప్రింగ్‌సెమీ కండక్టర్స్ అంగీకారం - ఐటి, పరిశ్రమల మంత్రిశ్రీధర్‌బాబు వెల్లడి



హైదరాబాద్ : 'స్కిల్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్'గా తెలంగాణను మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చిత్తశుద్ధితో కృషితో చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్న యూకేకు చెందిన సెమీ కండక్టర్ దిగ్గజ సంస్థ ఆర్మ్ హెూల్డింగ్స్ సంస్థ ప్రతినిధులతో ఆయన బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో భేటీ అయ్యారు. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలు, పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న

మిగతా 2లో

## కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బిఆర్ఎస్ దోపిడీ : మంత్రి పొంగులేటి



హైదరాబాద్ : బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో ప్రజల సొమ్మును దోపిడీ చేసిందని, కమిషన్ రిపోర్టు తదుపరి ఎంతటివారైనా చట్టపరమైన చర్యలు తప్పవని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ములుగు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన అనంతరం జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి సీతక్క తో కలిసి ఆయ మాట్లాడుతూ..గత ప్రభుత్వం అభివృద్ధి అనే ముసుగులో ధనిక రాష్ట్రాన్ని దోచుకునే విషయంలో ప్రధాన ఎజెండా మూడింటిలో టార్గెట్ పెట్టుకుందని ఆరోపించారు. గోదావరి, కృష్ణా నీరు వృధాగా సముద్రంలోకి పోతున్నాయని నీటిని వడేసి

మిగతా 2లో



## రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు

హైదరాబాద్ : రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాష్ట్రంలో గురువారం ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ వచ్చే అవకాశం ఉందని, ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటుగా మరో మూడు రోజులు రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## చెత్త తరలించే ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని స్థితికి రేవంత్ సర్కార్: హరీష్ రావు



హైదరాబాద్ : రాష్ట్రంలో చెత్త తరలించే ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని దిక్కుమాలిన స్థితికి సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని దిగజార్చారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు విమర్శించారు. పెట్రోల్ పంపు వాళ్ళు డీజిల్ ఉద్దెరకు పోయడం లేదని, అప్పు పుడుతలేదని, సెక్రటరీలు ట్రాక్టర్ తాళాలను అధికారులకు అప్పగించే పరిస్థితికి తెచ్చారని మండిపడ్డారు. ఏడాదిన్నరగా నిధులు ఇవ్వకుంటే గ్రామ పాలన ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి చేతగానితనం పంచాయతీ అధికారులకు, పారిశుద్ధ్య సిబ్బందికి శాపంగా

మిగతా 2లో



## ప్రధానితో భేటీ కావాలంటే కరోనా టెస్ట్

న్యూఢిల్లీ : దేశంలో కొవిడ్ మహమ్మారి రోజురోజుకూ వ్యాపిస్తోంది. తాజాగా ఈ వైరస్ బారిన పడినవారి సంఖ్య 7వేలు దాటింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ అ ధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంఓ సూచించినట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ బు ధవారం విడుదల చేసిన అధికారిక తాజా డేటా ప్రకారం గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో

మిగతా 2లో

## కొత్త మంత్రులకు శాఖల కేటాయించిన ప్రభుత్వం



కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డితో సిఎస్ రామకృష్ణారావు బుధవారం రాత్రి సమావేశ మయ్యారు. మంత్రులకు శాఖల కేటాయింపునకు సంబంధించి సిఎస్‌కు సిఎం రేవంత్‌రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలోనే సిఎం ఆదేశాల మేరకు జిఏడి కొత్తగా మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన ముగ్గురికి శాఖలను కేటాయించింది. అందులో భాగంగా గడ్డం వివేక్ వెంకటస్వామికి మైనింగ్, కార్మికశాఖలను, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలను, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక శాఖ, క్రీడలు, యువజన శాఖలను కేటాయిస్తూ ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శాఖల కేటాయింపు జరిగిన నేపథ్యంలో కొత్త మంత్రులు నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లుగా తెలిసింది. ఈ మేరకు సెక్రటేరియట్‌లోని వారి చాంబర్లను సాధారణ పరిపాలన శాఖ అధికారులు సిద్ధం చేస్తున్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
గురువారం 12 జూన్ 2025

# రైతులకు వానకాలం రైతు భరోసా డబ్బులు వెంటనే రైతు లా ఖాతాలో జమ చేయాలి?

## వార్ల వెంకటయ్య సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు డిమాండ్,




**నేటి సత్యం నాగర్ కర్నూల్. జూన్ 11**తాడూరు మండలం భల్లన్ పల్లీ, గ్రామంలో సిపిఐ శాఖ మహా సభ సమావేశం డాంగట్ల వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్ల వెంకటయ్య సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, పాల్గొని మాట్లాడుతూ రైతులకు వానకాలం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలలో వెయ్యాలని పిలుపునిచ్చారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సంవత్సరం నర గడుస్తున్న రైతు భరోసా డబ్బులు రైతులకు వేయడంలో పూర్తిగా విఫలం చెందారని ఆయన అన్నారు,ఆరుకాలం పంటలు వండించి నా రైతుకు గిట్టుబాటు ధర లేక సన్న వడ్లకు రూ,500/ లు బోనస్ ఇవ్వడంలో పూర్తీ విఫలం అయ్యారు, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతులకు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ల ద్వారా రైతులను  ఆదుకోవాలి,భూమిలేని నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం ఐడెంటి కార్డులు ఇచ్చి రైతు భరోసా డబ్బులు సంవత్సరానికి రూ 12,000 వేయాలి, రైతులకు పండ్ల తోటలకు పందిరి సాగు చేసే రైతులకు కూడా ఆదుకోవాలి, గ్రామీణ బ్యాంకుల ద్వారా రైతులకు క్రాప్ లోన్ ఇచ్చి రైతులకు పెట్టుబడి సహాయంగా ఆదుకోవాలి,ఈ కార్యక్రమంలో సిపిఐ తాడూరు మండల కార్యదర్శి ఎండి, కుబుద్దీన్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి కొండన్న గౌడ్, సిపిఐ గ్రామ నాయకులు గుల్ల రవి, తిరుపతి, ఈర్ల నారాయణ, బాలయ్య దేవమ్మ, నారమ్మ గొర్ల ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో స్వీపర్, స్కావెంజర్ కు దరఖాస్తు చేసుకోండి..




**కొల్లాపూర్, జూన్ 11(నేటి సత్యం ప్రతినిధి)** కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వీపర్, స్కావెంజర్ ల నియామకము కొరకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు.  కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వీపర్ మరియు స్కావెంజర్ పోస్టుల తాత్కాలిక నియమాకానికి సెల్ఫ్ హెల్ప్ మహిళా సంఘాల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, ఆసక్తి కల స్త్రీ , పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

దరఖాస్తులను ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొల్లాపూర్ నందు తేదీ:18-6-2025 (బుధవారం) లోపు కళాశాల కార్యాలయం నందు సాయంత్రము గం॥ల 4:30 నిమిషాల వరకు సమర్పించగలరని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# రాజీవ్ యువశక్తి స్కీమును త్వరగా అమలు చేయాలి

## దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్




**నేటి సత్యం. నాగర్ కర్నూల్. జూన్ 11**నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్లో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొమ్ము భరత్, బండి లక్ష్మీపతి, సంయుక్తంగా మాట్లాడుతూ జూన్ 2 తారీఖున రాజీవ్ యువశక్తి స్కీమును అమలు చేస్తామని చెప్పి అమలు పరచకపోవడం పాలకుల లక్ష్యమని ఈ స్కీమును వెంటనే అమలు చేసి దరఖాస్తు చేసుకున్న ప్రతి దళితునికి ఉపాధి కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు అదేవిధంగా గత 11 సంవత్సరాల నుండి ఎస్సీ కార్పొరేషన్ నిధులు, ఇండస్ట్రియల్ పాలసీ ద్వారా రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేసి లోన్లు తీసుకున్న దళితులను ఆదుకోవాలని లేని యెడల త్వరలోనే జిల్లా వ్యాప్త ఆందోళనలు చేపడతామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉష అన్న, శివశంకర్, సురేష్, శ్రీను, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు

# మాదాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు



**నేటి సత్యం న్యూస్: గన్నేరువరం, జూన్ 11 (ముడికే రమేష్ యాదవ్):** గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామంలో భూ భారతిలో భాగంగా రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల తహసిల్దార్ జె నరేందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేపట్టిన భూభారతి ఆర్వో ఆర్ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, రైతులు తమ సమస్యలను రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాదాపూర్ గ్రామంలో భూ సమస్యలపై 76 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జే నరేందర్ ఆర్ ఐ రజనీకాంత్ రెడ్డి పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేపటినుండి పాఠశాలల పునః ప్రారంభం....

**నేటి సత్యం: గన్నేరువరం, జూన్ 11 (ముడికే రమేష్ యాదవ్):** రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 24 నుండి నిన్నటి వరకు పాఠశాలలకు ఉన్న వేసవి సెలవులు ముగిసిపోయి జూన్ 12 నుండి పాఠశాల ప్రారంభమవుతున్నాయి. ఈ సందర్భంగా గన్నేరువరం మండలం విద్యాశాఖ అధికారి శ్రీ రామయ్య మాట్లాడుతూ పాఠశాలలు నేటి నుండి ప్రారంభం అవుతున్నాయని ప్రారంభం ముందుగానే ఆరో తేదీ నుండి బడిబాట ప్రారంభించామని తెలియజేసినారు. గత విద్యా సంవత్సరం మండలం జిల్లాస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినదని 100% ఉత్తీర్ణత సాధించిన మండలంగా జిల్లా కలెక్టర్ గారి మన్ననలను పొందినామని తెలిపారు . ఈ విద్యా సంవత్సరం కూడా పాఠశాలలో గుణాత్మక విద్య అందించడానికి వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పాఠశాలల్లో బడి ఈడు పిల్లలందరినీ చేర్చే విధంగా బడిబాట కార్యక్రమాన్ని కూడా ఒక ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. పాఠశాలలో ప్రారంభమయ్యే నాటికే పాఠశాలలకు విద్యార్థులకు అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు ఏకరూప దుస్తులు చేరుకున్నాయని తెలిపారు. ఉపాధ్యాయులకే కాకుండా విద్యార్థులకు పోషకాలతో కూడిన భోజనాన్ని అందించే మధ్యాహ్న భోజనం కార్మికులకు కూడా నాణ్యమైన భోజనాన్ని అందించేటంలో మెలకువ మెలకువలను వారు పాటించాల్సిన నియమాలను తెలియజేస్తూ శిక్షణ



కార్యక్రమాన్ని కూడా నిర్వహించామని తెలిపారు వారితో పాటుగా పాఠశాలలో పారిశుధ్య పనులు నిర్వర్తించే స్కావెంజర్లకు కూడా పాఠశాల ఆవరణను మరియు టాయిలెట్లను శుభ్రంగా ఉంచే విధంగా వారికి కూడా శిక్షణ అందించామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ విద్యా సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు తీసుకొచ్చే విధంగా ఉపాధ్యాయులందరూ కూడా సమిష్టిగా పనిచేయాలని కోరినారు . నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్చవలసిందిగా గన్నేరువరం మండలంలోని తల్లిదండ్రులందరినీ మా పాఠశాలకు రమ్మని కోరారు. అదేవిధంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ కూడా బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా 100% నమోదు చేసే విధంగా కృషి చేయాలని ఆదేశించారు.

# రైతులకు రైతు భరోసా ఇచ్చి, రుణమాఫీ చేయాలి....

**కొల్లాపూర్ జూన్ 11 (నేటి సత్యం' ప్రతినిధి).**తెలంగాణ రాష్ట్రం లోని రైతులందరికీ రైతు భరోసా ను ఇచ్చి రుణమాఫీలు చేస్తూ ప్రస్తుత వర్షాకాలం లో రైతులు పంటలు వేసుకునేందుకు తగిన ఆర్థిక సహాయం లను ఇచ్చి రైతుల ను ఆదుకోవాలని సిపిఎం పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు డి. ఈశ్వర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం పెంట్లవెల్లి మండల కేంద్రం లో సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో పెంట్లవెల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం సిపిఎం పార్టీ నాయకులు రైతులు ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ జయసింహ కు వారు అందజేశారు. ఈ సందర్భం గా ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వ అధికారం లోకి వచ్చినాక ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడం లో పూర్తిగా విఫలం చెందిందనీ ఆయన విమర్శించారు. రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేస్తు,రైతులందరికీ రైతు రుణమాఫీ చేసినామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణ లో ఎక్కడ పూర్తిస్థాయి లో అమలు చేయ లేదన్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేటికీ రైతులకు విత్తనాలు ఎరువులు అందుబాటులో లేకుండా ఉన్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రం లో నెల కొని ఉన్నదని ఆయన అన్నారు. బ్యాంకుల ద్వారా రైతన్నకి రుణాలు



ఇవ్వాల్సింది పోయి నేటికీ రుణాలు ఇవ్వకుండా బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్నా తెలంగాణ రాష్ట్ర పాలకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోవడం లేదని ఈశ్వర్ విమర్శించారు. ఇప్పటికైనా రైతంగ సమస్యలు పరిష్కరించక పోతే ప్రజల్ని రైతులని సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో "ప్రజా పోరాటాలు" నిర్వహిస్తామని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని పాలకులను హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల నాయకులు తిమ్మస్వామి, ఆదిలక్ష్మి,కృష్ణయ్య, లక్ష్మయ్య, దేవమ్మ, ఈశ్వర్, చెన్నమ్మ, పాలెం దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ఉచిత పంపిణీ తో బెంబేలెత్తుతున్న బియ్యం

**కొల్లాపూర్, జూన్ 11 (నేటి సత్యం ప్రతినిధి:.యస్.పి.మల్లిఖార్జున సాగర్)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల కార్డు రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం ను ఉచితము గా పంపిణీ చేస్తుండడం తో కొల్లాపూర్ ప్రాంతం లోని ప్రైవేటు బియ్యం వ్యాపారులు అమ్మకాలు పడిపోతున్నాయని బియ్యం వ్యాపారాలు దెబ్బతింటున్నాయని బెంబేలు ఎత్తిపోతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లోని తెల్ల రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ నెల నుండి సన్నబియ్యం ను ఉచితము గా పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టినది. దీని తో ఏప్రిల్ మాసం నుండి కొల్లాపూర్ పట్టణం లో బియ్యము ను అమ్మే వ్యాపారులు బియ్యం కొనుగోలు నిలిచి పోవడం తో కొల్లాపూర్ పట్టణం లో బియ్యం అమ్మకం చేస్తున్న ప్రైవేటు వ్యాపారులు తమ వ్యాపారాలకు గండి పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు జూన్, జూలై, ఆగస్టు మూడు మాసాల రేషన్ బియ్యం ను కూడా జూన్ మాసం లో ఒకేసారి తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితము గా సన్న బియ్యం ను సరఫరా చేస్తుండడం తో కొల్లాపూర్ పట్టణం లో ప్రైవేటు బియ్యం అమ్మకాలు పూర్తిగా జీరో స్థాయికి పడిపోయినవి అని, దీనితో బియ్యం అమ్మే వ్యాపారులు తమ వ్యాపారాలకు తీసుకున్న దుకాణ కిరాయిలు కూడా వసూలు కావడం లేదని వ్యాపారులు వాపోవుతున్నారు. ప్రస్తుతం కొల్లాపూర్ పట్టణం లో 25 కిలోల సోనా సన్న బియ్యము ను ప్రైవేటు వ్యాపారులు 1300 రూపాయలకు విక్రయిస్తున్నారు. రేషన్ దుకాణాలలో సన్న బియ్యం ఉచితము గా సరఫరా చేయక ఉన్నప్పుడు కొల్లాపూర్ పట్టణం లో ప్రైవేటు వ్యాపారుల బియ్యం అమ్మకాలు ఒక మోస్తారుగా జరిగేవి. అయితే ఎప్పుడైతే రేషన్ దుకాణాలలో ఉచితము గా సన్న బియ్యము ను ప్రభుత్వము లబ్ధిదారులకు సరఫరా చేయడానికి శ్రీకారం చుట్టిం దో అప్పటి నుండి కొల్లాపూర్ పట్టణం లో ప్రైవేటు గా బియ్యం కొనుగోలు చేసే వారు లేక ప్రైవేట్ గా బియ్యం అమ్మకాలు జీరో సాయికి పడిపోయిన వి అని కొల్లాపూర్ పట్టణం లో ప్రైవేటు గా బియ్యము ను విక్రయించే వ్యాపారులు తమ వ్యాపారాలు దినదినానికి పడి పోతుండడం తో ఏమి చేయాలో..? తెలుసుకోలేని దుస్థితిలో బెంబేలు పడిపోతున్నారు. అలాగే గతం లో రేషన్ దుకాణాలలో దొడ్డు బియ్యం ఇస్తూ న్నప్పుడు అప్పుడు కొంతమందిలబ్ధిదారులు ప్రభుత్వం ఉచితం గా సరఫరా చేసి అట్టి దొడ్డు బియ్యం ను తినలేక వాటిని ప్రైవేట్ వ్యాపారులకు కిలో 22 రూపాయల నుండి 25 రూపాయలకు అమ్ముకొని సొమ్ము చేసుకునేవారు. లబ్ధిదారుల నుండి అట్లా కొనుగోలు చేసిన రేషన్ బియ్యం ను కొల్లాపూర్ పట్టణం లోని ప్రైవేటు బియ్యం వ్యాపారులు దొడ్డు బియ్యం ను రీసైక్లింగ్ చేసి అవే సన్న బియ్యం అంటూ తిరిగి వినియోగదారులకు అమ్మి సొమ్ము చేసుకోవడం, అలాగే అట్టి దొడ్డు బియ్యం ను నూకలుగా చేసి డిష్టరీ పరిశ్రమలకు, అలాగే కోళ్ల దానా కు అమ్మి సొమ్ము చేసుకుని ప్రైవేటు బియ్యం వ్యాపారులు లబ్ధిపడేవారు. ప్రస్తుతం అట్టి దొడ్డు బియ్యం సరఫరా బంద్ కావడం, రేషన్ షాపులలో మూడు నెలల సన్న బియ్యము ను ఉచితము గా ఇస్తుండడం తో ఆ బియ్యము ను లబ్ధిదారులు ప్రైవేటు వ్యాపారులకు విక్రయించ కుండా లబ్ధిదారులే తమ సొంతము నకు వినియోగించుకుంటు డం తో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో ప్రైవేటు గా బియ్యం వ్యాపారాలు చేసే వ్యాపారులు తమ బియ్యం వ్యాపారాలు దెబ్బ తినడం తో ఆర్థిక వనరులు తగ్గిపోయి లబోదిబోమంటున్నారు.

# దరఖాస్తులకు పరిమితం కాకుండా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి


## ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

**నేటి సత్యం. హైదరాబాద్. జూన్ 11** దరఖాస్తులకు పరిమితం కాకుండా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దరఖాస్తులు తప్ప అమలుకు నోచుకోవడం లేదని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించడానికై రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రూ.50వేల




నుండి రూ.5 లక్షల వరకు రుణాలను ఇస్తామని 6వేల కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. ఈ పథకానికి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు 16 లక్షలా 25వేల మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున రాజీవ్ యువ వికాస్ పతకం లబ్దిదారులకు నిధులను మంజూరు చేస్తామని ప్రచారం చేసి వాయిదా వేసిందన్నారు.ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా కాలయాపన చేయకుండా రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన లబ్దిదారుల అందరికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిబిల్ స్కోరు లేకున్నా నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి మధు, శివ కుమార్ , వంశి తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి..



| S. No. | Name of the Subjeect | Telugu/ English Medium | Urdu Medium |
|---|---|---|---|
| 1 | Psychology / Sociology | 1 | 0 |
| 2 | Psychology | 1 | 1 |
| 3 | Mathematics and its Pedagogy | 2 | 0 |
| 4 | Social Science and its Pedagogy | 0 | 1 |
| 5 | English | 2 | 0 |
| 6 | Telugu | 1 | 0 |
| 7 | Health & Physical Education | 1 | 0 |
| 8 | Visual arts & Performing arts | 1 | 0 |
| 9 | Urdu | 0 | 1 |
| | Sub Total | 09 | 03 |

**కొల్లాపూర్, జూన్ 11 (నేటి సత్యం ప్రతినిధి)**ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) కళాశాల మహబూబ్ నగర్ నందు 20 25- 20 26 అకాడమిక్ ఇయర్ కు గెస్ట్ లెక్చరర్ గా పని చేయుటకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ విద్యా శిక్షణా సంస్థ ప్రధాన ఆచార్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు. 65 ఏండ్లు దాటని అభ్యర్థులు ఈనెల 13 నుంచి 19వ తేదీ వరకు తమ విద్య అర్హతలతో కూడిన దరఖాస్తులను మహబూబ్ నగర్ లోని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ సహా ప్రధానాచార్యులు గారికి సమర్పించుకోవాలని, మిగతా వివరాలకు 9 9 4 9 99 3 7 1 4 ఫోను చేసి తెలుసుకోవచ్చునని ఆయన తెలియజేశారు.

జిల్లా విద్యా శిక్షణ సంస్థ లో గెస్ట్ లెక్చరర్ గా పని చేయుటకు కరి కులర్ సబ్జెక్టులు బోధించుటకు సంబంధిత సబ్జెక్టు నందు పీజీ డిగ్రీ మరియు పి జీఎమ్ఈడి అర్హత కలిగి ఉండాలని ఆయన తెలియజేశారు. ఇతర కరి కులర్ సబ్జెక్టులు బోధించుటకు హెల్త్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎం పీ ఈ డి అర్హత కలిగి ఉండాలని, విజువల్ ఆర్ట్స్ మరియు ఫేర్మా ర్మింగ్ ఆర్ట్స్ పీజీ లేదా బ్యాచిలర్ డిగ్రీ నందు ఫైన్ ఆర్ట్స్ మ్యూజిక్ డాన్స్ థియేటర్ మొదలగున్నవి,సాంకేతిక పరిజ్ఞానము కలిగి ఉండి డిజిటల్ తరగతులు ఐఎఫ్ పి ప్రొజెక్టర్ ఎక్స్ట్రా ద్వారా బోధించవలసిన అర్హతలు ఉండాలని జిల్లా ప్రభుత్వ విద్యా శిక్షణ సంస్థ ప్రధాన ఆచార్యులు తెలియజేశారు.

# సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల.5,వ జెన్నారం శాఖ సమావేశం




**నేటి సత్యం. అబ్దుల్లాపూర్మెట్. జూన్ 11** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని జన్నారం కాలనీలో సిపిఐ 5వ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి. సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్,అజ్మీరా హరి సింగ్ నాయక్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల చారి, యాదగిరి , బిక్షపతి, గణేష్ నాయక్, రాములు, సరస్వతి , పాల్గొన్నారు. జేన్నారం శాఖ కార్యదర్శిగా వడ్త్యా రమేష్ నాయక్, సహాయ కార్యదర్శిలుగా.. సాయిలు, చందన, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారికి సిపిఐ రాష్ట్రనాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి అభినందనలు తెలిపారు.

# మంత్రి జూపల్లి కృష్ణారావు మహాశయా..

# కొల్లాపూర్ కు ఆర్టికల్చర్ కళాశాలను తిరిగి తెస్తారా...?

**కొల్లాపూర్, జూన్ 11 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)**కొల్లాపూర్ ను అభివృద్ధి లో కోహినూరు వజ్రం లా..! వ్యవసాయ రంగం లో కోనసీమ లా చేస్తామంటూ చెప్పిన మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమునకు మంజూరై కొల్లాపూర్ లో ప్రారంభించబడి చిట్యాలకు తరలింపబడిన హార్టికల్చర్ కళాశాలను తిరిగి కొల్లాపూర్ కు తీసుకు వస్తారా..? కొల్లాపూర్ లో విద్యాభివృద్ధి ని చేస్తారా..? లేక చేతకానీ మంత్రిలా ఉంటారా...? అని కొల్లాపూర్ నియోజకవర్గం లోని విద్యార్థిని విద్యార్థులు కొల్లాపూర్ ప్రజలు మంత్రి జూపల్లి కృష్ణారావును ప్రశ్నిస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రానికి గతం లో మంజూరైన ఆర్టికల్చర్ కళాశాలను కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని రాణి ఇందిరా దేవి హై స్కూల్ భవన సముదాయము లో అప్పట్లో కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి(బి ఆర్ ఎస్) హయాము లో ప్రారంభించారు. దీనితో కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఆర్టికల్చర్ కళాశాలలో చేరాలని ఆశపడుతూ కొంతమంది విద్యార్థులు కొల్లాపూర్ పట్టణం లో ప్రారంభించిన ఆర్టికల్చర్ కళాశాలలో చేరారు. అయితే కొల్లాపూర్ లో ముచ్చటగా ప్రారంభించిన ఆర్టికల్చర్ కళాశాల పట్టుమని నెల ల రోజులు కాకుండానే కొల్లాపూర్ పట్టణం లో హార్టికల్చర్ కళాశాలకు తగిన భవన వసతులు సదుపాయాలు లేవనే కారణం తో కొల్లాపూర్ లో ప్రారంభించబడిన ఆర్టికల్చర్ కళాశాలను అప్పట్లో మంత్రి నిరంజన్ రెడ్డి ప్రాతి నిత్యం వహిస్తున్న వనపర్తి నియోజకవర్గం లోని చిట్యాల కు రాజకీయ పలుకుబడి కారణాల తో అధికారులు తరలించి కొల్లాపూర్ లో జాయిన్ అయిన విద్యార్థులను అక్కడికి బదిలీ చేసి అక్కడనే కొల్లాపూర్ కు మంజూరైన ఆర్టికల్చర్ కళాశాలను ప్రారంభిస్తూ కొనసాగింపు చేస్తూ వచ్చారు. కాగా కొల్లాపూర్ పట్టణము ను విద్యలో కోహినూరు వజ్రము లా అభివృద్ధి చేస్తామంటూ మా తాతలు నే తి నీ తాగారు... మీరు మా మూతులను వాసన చూడండి అంటూ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో విద్యను అభివృద్ధి పరుస్తామంటూ కొల్లాపూర్ లోని ఒకప్పటి రాణి ఇందిరా దేవి హై స్కూల్ కళాశాలల పూర్వ విద్యార్థులు కొల్లాపూర్ అల్యూమినియం వేడుకలు అంటూ రంగా రంగా వైభవం గా గతము లో కొల్లాపూర్ లో సంబరాలు చేసుకున్నారు తప్ప అలాంటి వేడుకలు జరుపుకున్న పూర్వ విద్యార్థులు గాని వేడుకలను తెరచాటు నుండి నడిపిన రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు గాని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో విద్యాభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని కొల్లాపూర్ కు మంజూరైన కళాశాలలు ఇతర ప్రాంతాలకు తరలి వెళుతున్నా కొల్లాపూర్ ఎమ్మెల్యే గా రాష్ట్ర మంత్రి గా ప్రాతినిథ్యము వహిస్తున్న జూపల్లి కృష్ణారావు ప్రస్తుతము కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో విద్యాభివృద్ధి గురించి ఎలాంటి చర్యలు చేపట్టుట లేదని కొల్లాపూర్ పట్టణ ప్రాంతం లోని యువతి



యువకులు, విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తమ బాధలను వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్ లో విద్యను అభివృద్ధి చేస్తామంటూ గొప్పలు చెప్పిన పాలకులు ప్రజాప్రతినిధులు కొల్లాపూర్ కు మంజూరై కొల్లాపూర్ లో ప్రారంభించబడి చిట్యాలకు తరలించుకు వెళ్లిన ఆర్టికల్చర్ కళాశాలను తిరిగి కొల్లాపూర్ కు తీసుకువచ్చి కొల్లాపూర్ లో పునర్ ప్రారంభించాలని కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు మంత్రి జూపల్లి కృష్ణారావు కు విజ్ఞప్తి చేస్తున్నారు. చూద్దాం కొల్లాపూర్ ను విద్యలో అభివృద్ధిలో కోహినూర్ వజ్రం లా వ్యవసాయ రంగం లో కోనసీమలా చేస్తామని ఒకప్పుడు ఎన్నికల సమయం లో ప్రజలకు హామీలు ఇచ్చిన ప్రస్తుత కొల్లాపూర్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ( అప్పటి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి) ప్రస్తుత విద్యా సంవత్సరం లో కొల్లాపూర్ ను ఏ విధము గా అభివృద్ధి చేస్తారో..? కొల్లాపూర్ నుండి తరలించి చిట్యాల లో ప్రారంభించిన కొల్లాపూర్ కు మంజూరైన ఆర్టికల్చర్ కళాశాలను తిరిగి మంత్రి హోదాలోనైనా కొల్లాపూర్ తీసుకొస్తారా.? కొల్లాపూర్ లో ఆర్టికల్చర్ కళాశాల ప్రారంభమయ్యేందుకు కృషి చేస్తారా..? లేదా..? ఎదురు చూద్దామని ప్రజలు మంత్రి తీసుకొనే చర్యల గురించి ఎదురుచూస్తున్నారు. కాగా ప్రస్తుతం కొల్లాపూర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల లు ఉన్నా కళాశాలలో పాఠ్యాంశాలు బోధించేందుకు తగినంతమంది లెక్చరర్లు లేరని, ముఖ్యం గా కొల్లాపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాంస్క్రిట్ బోధించే అధ్యాపకులు ఆచార్యులు కళాశాల ప్రారంభం నుండి లేరని ఈ విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు పట్టించు కోవడం లేదని కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు సరైనంత మంది బోధించే లెక్చరర్లు లేక తాము పడుతున్న ఇక్కట్లను ఇబ్బందులను తెలియజేశారు. అలాగే మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిథ్యం వహిస్తున్న కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎప్పటినుండో కొల్లాపూర్ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు గత ఆరు పర్యాయాలుగా కొల్లాపూర్ కు ఎమ్మెల్యేగా మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఎన్ని పర్యాయాలు విజ్ఞప్తి చేసినా విన్నవించుకున్నా మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయలేకపోతున్నారని కొల్లాపూర్ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు తమ బాధలను వ్యక్తం చేస్తూ కొల్లాపూర్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న చేతకాని నేతల మూలము గా కొల్లాపూర్ లో చదువుకునేందుకు తగినన్ని కళాశాల లేని కారణం గా తాము ఎక్కడో దూరప్రాంతాలలో ఉన్న కళాశాలలకు వెళ్లి చదువుకునేందుకు ఆర్థిక వనరులు లేక చదువులను మధ్యలోనే వదిలేసి బర్ల కాపరులుగా భవన నిర్మాణ కార్మికులుగా ప్రాజెక్టు పనుల కూలీలుగా వ్యవసాయ కూలీలుగా గొర్రెల కాపరులుగా మారుతున్నామని కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు తమ బాధలను వ్యక్తం చేస్తున్నారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రము ను విద్యలో కోహినూరు వజ్రం లా, వ్యవసాయ రంగం లో కోనసీమ గా చేస్తామని వాగ్దానాలు ఇచ్చిన ప్రజా ప్రతినిధి మంత్రి జూపల్లి కృష్ణారావు ఇప్పటికైనా తమ బాధలను చూసి కొల్లాపూర్ కు మంజూరై కొల్లాపూర్ పట్టణంలో ప్రారంభించబడి చిట్యాలకు తరలింపబడిన ఆర్టికల్చర్ కళాశాలను తిరిగి కొల్లాపూర్ తీసుకొచ్చి కొల్లాపూర్ లో పున ప్రారంభించాలని అలాగే కొల్లాపూర్ పట్టణం లో పాలిటెక్నిక్ కళాశాల ను ప్రారంభించే విధం గా కొల్లాపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలో హైస్కూల్లో ఉన్న ఉపాధ్యాయులు లెక్చరర్ల ఖాళీలను త్వరగా భర్తీ చేసే విధము గా మంత్రి జూపల్లి కృష్ణారావు ఇప్పటికైనా కృషిచేసి విద్యాపరం గా తాము కొల్లాపూర్ లోనే ఉంటూ కొల్లాపూర్ లోనే చదువుకునే విధం గా తమకు అన్ని విధాలుగా విద్యార్జన సౌకర్యాలు కల్పించాలని కొల్లాపూర్ ప్రాంతం లోని విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాగా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రసిద్ధి చెందిన మామిడి పండ్ల ఉత్పత్తి ఎగుమతి అలాగే కృష్ణా నది తీరం నుండి లక్షల టన్నుల్లో చేపల ను పట్టి ఎగుమతి చేస్తున్న కొల్లాపూర్ పట్టణంలో మామిడి పండ్ల రస ఉత్పత్తి మామిడిపండ్ల నిలువ కేంద్రాలను చేపల నిల్వ కేంద్రాలను శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయించుటలో కూడా మంత్రి జూపల్లి కృష్ణారావు తగినంతగా కృషి చేయడం లేదని కొల్లాపూర్ ప్రాంతంలోని మామిడి పడ్ల రైతులు మత్స్యకారులు తమ బాధలను వ్యక్తము చేస్తున్నారు. రాష్ట్ర మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో మామిడిపండ్ల ప్రాసెసింగ్ యూనిట్ ను, చేపల ఎగుమతి, చేపల నిల్వ శీతల గిడ్డంగులను ఏర్పాటు చేసే విధం గా కృషి చేయాలని కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన మామిడిపండ రైతులు, మత్స్యకారులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చుట్టుముట్టిన పోలీసు బలగాలు...

## భాగ్యనగరంలో కదం తొక్కిన నేతలు...

## తప్పుడు ఆరోపణలు చేసే మనోభావాలను దెబ్బతీయకూడదు...

## బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రవి యాదవ్...

**నేటి సత్యం రంగారెడ్డి జూన్ 11** శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ నుండి బిఆర్ఎస్ సైనికులు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రవి యాదవ్ మాట్లాడుతూ కేసిఆర్ అంటే తెలంగాణ ప్రజల గుండె సప్పుడు అలాంటింది తప్పుడు ఆరోపణలు చేస్తూ మా మనోభావాలు దెబ్బతీయడం ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వానికి చెప్పడం జరుగుతుందన్నారు. కేసిఆర్ కాళేశ్వరంపై కమిషన్ విచారణకు హాజరైన మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ





బాపు కేసీఆర్ కి సంఘీభావంగా బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న మారబోయిన రవి యాదవ్ గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం. బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకలు, మహిళా నాయకలు, అభిమానాలు, కార్యకర్తలు ..జై తెలంగాణ ....జై కెసిఆర్ .... అంటూ నినాదాలతో భాగ్యనగరాన్ని మార్మోగించారు.

# బుద్ధ ఆరామానికి స్థలం ఇవ్వాలని ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతి.

## అంబేడ్కర్ జాతర కమిటీ జిల్లా అధ్యక్షులు గడ్డం విజయ్

**నేటి సత్యం. నాగర్ కర్నూల్. జూన్ 11**నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ హాల్ లో ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా అధ్యక్షులు గడ్డం విజయ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ తో మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన బుద్ధుని మార్గంలో నడవడం కోసం జిల్లా కేంద్రంలో ఒక ఆరామాన్ని ఏర్పాటు చేసుకోవడం కోసం 2 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కెటాయించాలని చైర్మన్ తో చెప్పడం జరిగింది. హిందువులకు



దేవాలయ భూములు,ముస్లింలకు మసీదులు,క్రైస్తవులకు చర్చీలు,మిషనరీల పేరుతో భూములు ఉన్నట్లుగా అంబేద్కర్ చూపిన బుద్ధ మార్గంలో నడుచుటకు జిల్లా కేంద్రంలో 2 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కెటాయించి అట్టి స్థలంలో ఆరామ నిర్మాణం కోసం బడ్జెట్ కెటాయించాలని కోరారు. ప్రజలు నాన్న మార్గంలో సత్ప్రవర్తనకు నడుచుకు బుద్ధ మార్గమే సరైనదని అందుకు బుద్ధారముల కోసం సహకరించాలని కోరారు. దీనికి చైర్మన్ బక్కి వెంకటయ్య సానుకూలంగా స్పందిస్తూ జిల్లా కలెక్టర్ గారితో చెప్పగా కలెక్టర్ బానావత్ సంతోష్ తప్పకుండా చూస్తామని చైర్మన్ సమక్షంలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూరాకుల శ్రీనివాస్, బిఎస్పీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ అధ్యక్షులు కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకమే మా బలం, అభివృద్ధే మా ధ్యేయం

## - ప్రతినిత్యం అభివృద్ధి దిశగా కొనసాగుతాం GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**మన్సూరాబాద్: జూన్ 11 నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ లోని పవనగిరి కాలనీ లో, కాలనీ నుండి %దీ.వీ.ా% యాదవ్ కాలనీ వరకు సుమారు రూ:-26.20 లక్షల వ్యయంతో నూతన సీ.సీ రోడ్డు పనులను వివిధ కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దాదాపు సంవత్సర కాలం నుండి టెండర్ అయ్యాక పెండింగ్ లో ఉన్న పనులు ఒక్కొక్కటిగా ప్రారంభించుకుంటున్నామని అదేవిధంగా %జ.ా.=% కాలనీ నుండి %దీ.వీ.ా% యాదవ్ కాలనీ,లక్ష్మీ నగర్ కాలనీ,గాయత్రి నగర్ కాలనీ మరియు వీరన్న గుట్టకు కాలనీకి సులభంగా వెళ్లే మార్గంగా ఉండే సి.సి రోడ్డును తొందరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలియజేసుకుంటూ అధికారులకు సరైన లెవెల్స్ పాటించి రోడ్డు నిర్మించాలని, సరైన నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డును నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిల్ గౌడ్, హరినాథ్, హరిప్రసాద్,కృష్ణ గౌడ్,గుట్ట రాజేందర్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, సంజీవరెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహుడు, నరేష్,భాస్కర్ యాదవ్,ఎర్ర శ్రీను,నాయక్,యాదగిరి, శ్రీనివాసరెడ్డి,శ్రీకాంత్ యాదవ్, శేఖర్ యాదవ్ కాలనీ వాసులు, బిజెపి నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ "బడిబాట" కార్యక్రమంలో పాల్గొన్న: కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్



**కొత్తపేట్ : జూన్ 11 నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** ఉప్పల్ మండల కేంద్రంలోని మోహన్ నగర్ మండల ప్రజాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట బడిబాటను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తపేట్ డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులతో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు, ప్రైవేటు పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని ఉచితంగా పాఠ్యపుస్తకాలతోపాటు, రెండు జతల యూనిఫామ్స్, నోట్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అలాగే ప్రభుత్వ స్కూళ్లలో సన్నబియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల విద్యాధికారి రామారావు , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విజయలక్ష్మి అలాగే బస్తీ వాసులు మేకల సత్యనారాయణ, ఉపేందర్ సింగ్ , కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ , నాయకులు సుందర్ నారాయణ, మహేందర్ యాదవ్ , నర్సింగ్పాల్గొన్నారు

# అమరగిరి ఐ ల్యాండ్ లో కాటేజ్ ల నిర్మాణానికి అధికారుల సర్వే...



**కొల్లాపూర్, జూన్ 11 (నేటి సత్యం ప్రతినిధి )**కొల్లాపూర్ మండలం లోని కృష్ణా నది తీరం లో ఉన్న అమరగిరి గ్రామ సమీపం లోనీఐ ల్యాండ్ ను నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ కొల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులు బుధవారం రోజు సందర్శించారు. కొల్లాపూర్ మండలం అమరగిరి గ్రామ ప్రాంతం లో కృష్ణానది లో ఉన్న ఐ ల్యాండ్ ను పర్యాటక పరము గా అభివృద్ధి పరుస్తూ, పర్యాటకుల విడిది కొరకు చేపట్టనున్న కాటేజీ ల నిర్మాణాల కొరకు నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ,టూరిజం కార్పొరేషన్ డి ఈ పరుషవేది , ఏ ఈ ఈ నాగార్జున గౌడ్ , కొల్లాపూర్ మండల రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ జానయ్య, సర్వేయర్లతో కలిసి సర్వే నిర్వహించారు. కృష్ణానది ఫుల్ ట్యాంక్ లెవెల్ సందర్భం లోనూ 5 ఎకరాల ప్రభుత్వ భూమి పర్యాటకానికి అభివృద్ధి పరం గా ఉపయోగపడుతుందని,ఇందులో పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు అమరగిరి ఐ ల్యాండ్ అభివృద్ధి పరం గా ఉపయోగపడే 5 ఎకరాల ప్రభుత్వ స్థలం లో ఒక మంచి పర్యాటక కేంద్రం గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని పర్యాటక అధికారి కల్వరాల నరసింహ అన్నారు. ఈ సర్వే కార్యక్రమం లో కొల్లాపూర్ మండల సర్వేయర్ కృష్ణ,అమరగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు , కాంగ్రెస్ పార్టీ నాయకులు మిద్దె రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.


# అమరగిరి ఐ ల్యాండ్ లో కాటేజ్ ల నిర్మాణానికి అధికారుల సర్వే...





**కొల్లాపూర్, జూన్ 11 (నేటి సత్యం ప్రతినిధి )**కొల్లాపూర్ మండలం లోని కృష్ణా నది తీరం లో ఉన్న అమరగిరి గ్రామ సమీపం లోనీఐ ల్యాండ్ ను నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ కొల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులు బుధవారం రోజు సందర్శించారు. కొల్లాపూర్ మండలం అమరగిరి గ్రామ ప్రాంతం లో కృష్ణానది లో ఉన్న ఐ ల్యాండ్ ను పర్యాటక పరము గా అభివృద్ధి పరుస్తూ, పర్యాటకుల విడిది కొరకు చేపట్టనున్న కాటేజీ ల నిర్మాణాల కొరకు నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ,టూరిజం కార్పొరేషన్ డి ఈ పరుషవేది , ఏ ఈ ఈ నాగార్జున గౌడ్ , కొల్లాపూర్ మండల రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ జానయ్య, సర్వేయర్లతో కలిసి సర్వే నిర్వహించారు. కృష్ణానది ఫుల్ ట్యాంక్ లెవెల్ సందర్భం లోనూ 5 ఎకరాల ప్రభుత్వ భూమి పర్యాటకానికి అభివృద్ధి పరం గా ఉపయోగపడుతుందని,ఇందులో పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు అమరగిరి ఐ ల్యాండ్ అభివృద్ధి పరం గా ఉపయోగపడే 5 ఎకరాల ప్రభుత్వ స్థలం లో ఒక మంచి పర్యాటక కేంద్రం గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని పర్యాటక అధికారి కల్వరాల నరసింహ అన్నారు. ఈ సర్వే కార్యక్రమం లో కొల్లాపూర్ మండల సర్వేయర్ కృష్ణ,అమరగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు , కాంగ్రెస్ పార్టీ నాయకులు మిద్దె రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.


## పేద ప్రజలకు అండగా ఎర్రజెండా అదే మా ఏజెండా

## సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శిగా ఎం సత్తిరెడ్డి సహాయ కార్యదర్శులుగా ఎండి మక్బూల్ వడ్ల మంజుల ఎన్నిక



**నేటి సత్యం. చేవెళ్ల. జూన్ 11**10/06/2025 రోజున చేవెళ్ల మండలంలోని అంబేద్కర్ భవనంలో సిపిఐ మండల మహాసభలు ఘనంగా జరిగినాయి ఈ మండల మహాసభలలో సిపిఐ చేవెళ్ల మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది రెండవసారి మండల కార్యదర్శిగా ఏం సత్తిరెడ్డి సహాయ సహాయ కార్యదర్శులుగా ఎండి మక్బుల్ వడ్ల మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి నాకు రెండవసారి సిపిఐ మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జిల్లా నాయకత్వానికి మండల నాయకత్వానికి ప్రజా సంఘాల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు పేద ప్రజలకు అండగా ఎర్రజెండా ఉంటుందని అదే మా ఎజెండా అని పార్టీ నిర్మాణం కోసం ప్రజాసంఘాల నిర్మాణం కోసం మేమందరం కష్టపడి పనిచేసి పేద ప్రజలకు కష్టజీవులకు కర్షకులకు రైతులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడి పోరాడుతామని ఒక ప్రకటనలో తెలిపారు

## గ్రీన్ మీడోస్ కాలనీలో పర్యటించిన: కార్పొరేటర్ కళ్లెం జీవన్ రెడ్డి




**హయత్ నగర్: జూన్ 11 నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్లోని గ్రీన్ మిడోస్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా కాలనీవాసులు కాలనీలో ప్రస్తుతం ఉన్నటువంటి బీటి. రోడ్ నిర్మించి చాలా కాలం గడవడంతో గుంతలు ఏర్పడి కాలనీవాసులకు మరియు వాహనదారులకు ప్రమాదకరంగా మారిందని నూతన బిటి రోడ్ నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కార్పొరేటర్ ని విజ్ఞప్తి చేయడంతో వారు స్పందించి వీలైనంత త్వరగా నూతన బిటి రోడ్ నిర్మాణం చేపట్టే విధంగా ఎస్టిమేషన్స్ రూపొందించాలని ఏ ఈ హేము నాయక్ కి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
గురువారం 12 జూన్ 2025

# బాల్యం కోసం.. రోబోటిక్స్!





సాంకేతికత ముద్దుబిడ్డలు రోబోలు. రెస్టారెంట్, సినిమా థియేటర్, ఆఫీస్, ఫ్యాక్టరీ ప్రతిచోటా రోబోలదే రాజ్యం. సరిహద్దులలోనూ వాటిదే పహారా. సాంకేతిక రంగంలో వస్తున్న ఈ పెనుమార్పులను పదేండ్ల క్రితమే గుర్తించారు హైదరాబాద్‌కు చెందిన దేవులపల్లి ప్రసూన. 'టిక్స్ రోబోటిక్స్' అనే సంస్థను స్థాపించి బాల్యానికి సాంకేతిక శిక్షణ అందిస్తున్నారు.

సాంకేతికత ముద్దుబిడ్డలు రోబోలు. రెస్టారెంట్, సినిమా థియేటర్, ఆఫీస్, ఫ్యాక్టరీ ప్రతిచోటా రోబోలదే రాజ్యం. సరిహద్దులలోనూ వాటిదే పహారా. సాంకేతిక రంగంలో వస్తున్న ఈ పెనుమార్పులను పదేండ్ల క్రితమే గుర్తించారు హైదరాబాద్‌కు చెందిన దేవులపల్లి ప్రసూన. 'టిక్స్ రోబోటిక్స్' అనే సంస్థను స్థాపించి బాల్యానికి సాంకేతిక శిక్షణ అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులనూ రోబో విద్యలో రాటుదేలుస్తున్నారు.

**ఆ అనుభవాలు ఆమె మాటల్లోనే..**

మాది హనుమకొండ. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి మైక్రో బయాలజీలో పీజీ చేశాను. పెండ్లి తర్వాత మా ఆయన రవికుమార్ అమెరికా వెళ్లారు. ఆయనతోపాటు నేనూ బయల్దేరాను. నాలుగేండ్లపాటు అక్కడే ఉన్నాం. మా పిల్లలు.. సుహాస్, అర్ణవ్ చదువుకుంటున్న స్కూల్‌లోనే వలంటీర్‌గా చేశాను. అక్కడి విద్యార్థులు రోబోటిక్స్‌లో చాలా ముందుంటారు. ఆ స్థాయి పరిజ్ఞానాన్ని మన పిల్లలకూ అందించాలనిపించింది. స్వదేశంపై మమకారంతో 2011లో భారత్ తిరిగొచ్చేశాం. హైదరాబాద్‌లోని మియాపూర్‌లో ఉంటున్నాం. అమెరికా నుంచి వస్తూ ఓ రోబో తీసుకొచ్చాను. రోబోటిక్స్ నిపుణుల సహకారంతో ఏడాదిపాటు రోబోల పనితీరు అధ్యయనం చేశాను. నా పిల్లలకు రోబోటిక్స్‌పై అవగాహన కలిగించేందుకు మంచి సంస్థల కోసం చాలా ప్రయత్నించారు. ఎక్కడా కనిపించలేదు. దీంతో ఆ బాధ్యత నేనే తీసుకున్నాను. వాళ్లకు గురువుగా మారాను. కొద్దిరోజులకే ఆ శాస్త్రం మీద వాళ్లు పూర్తి పట్టు సాధించారు. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఓ ఎగ్జిబిషన్‌లో ఐటీ మంత్రి కేటీఆర్ కూడా నన్ను ప్రశంసించారు. రోబోటిక్స్‌ను పదిమందికీ చేరువ చేయమని ప్రోత్సహించారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో 2016లో 'టిక్స్ రోబోటిక్స్' పేరుతో శిక్షణ సంస్థను ప్రారంభించాను.

**ఇరవై వేలమందికి పైగా..**


ప్రతి చిన్నారిలో నిగూఢంగా ఉన్న ప్రతిభను వెలికితీసి.. రోబోటిక్స్‌పై లోతైన పరిజ్ఞానాన్ని పెంపొందించడమే మా సంస్థ లక్ష్యం. ఇందులో భాగంగా వినూత్నమైన రోబోలకు ప్రాణం పోశాం. ఇక్కడ రూపుదిద్దుకున్న ప్రతి రోబో ప్రత్యేకమైందే. ఆరేండ్లు పైబడిన ఎవరైనా మా దగ్గర శిక్షణ తీసుకోవచ్చు. సొంతంగా రోబోలను ఆవిష్కరించవచ్చు.

ఈ ఏడేండ్లలో 20వేల మందికిపైగా శిక్షణ ఇచ్చాం. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లోనూ రోబోటిక్స్‌పై అవగాహన పెంచుతున్నాం. వివిధ పోటీల కోసం పిల్లలతో ఇప్పటివరకూ రెండొందలకు పైగా రోబోలను తయారు చేయించాం. 'టిక్స్ రోబోటిక్స్'లో శిక్షణ పొందిన ఎంతోమంది పిల్లలు అంతర్జాతీయ వేదికలపై ప్రతిభ చూపుతున్నారు. అమెరికా, యూకే తదితర దేశాలలో శిక్షణ తీసుకున్న వారితో పోటీపడి మరీ, మనవాళ్లు గెలవడం సంతోషంగా అనిపిస్తున్నది. కార్పొరేట్ స్కూళ్ల పిల్లలను వెనక్కి నెట్టి మియాపూర్, మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్నారు. ఇది ఎంతో మంచి పరిణామం. ఈ మార్పు గ్రామాల వరకూ విస్తరించాలి. పల్లెలు సైతం రోబోలను ఆవిష్కరించే రోజు రావాలి.

**వీహబ్ మద్దతు ..**


మా ప్రయత్నానికి వీహబ్ పూర్తి మద్దతు పలికింది. నెట్‌వర్కింగ్, మెంటర్‌షిప్ నా వ్యాపార విస్తరణకు దోహదపడ్డాయి. అనేక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ఐటీ కంపెనీలలో సెమినార్‌లు నిర్వహించే అవకాశాలనూ కల్పించింది. ఇక్కడితో ఆగకుండా.. విదేశాలకు విస్తరించాలన్నది నా సంకల్పం. మహిళ కెరీర్‌ను, కుటుంబ బాధ్యతలను వేరువేరుగా చూడాలి. రెండిటికీ సమన్యాయం చేయాలి. ఇదే నా సలహా.

## రామ్మా చిలుకమ్మా..





చిలుక పలుకులు, అతివ కులుకులు.. దేనికదే ముచ్చటగా ఉంటాయి. ఆ చిలుకమ్మ అందాలను కలికి ఆభరణాలుగా మారుస్తున్నారు నేటి డిజైనర్లు. అందుకు తగ్గట్టు అమ్మాయిలు కూడా.. రామ్మా చిలుకమ్మా అంటూ ఆ నగల పట్ల ప్రేమ మొలకల్ని మొలిపిస్తున్నారు. చిలుక పలుకులు, అతివ కులుకులు.. దేనికదే ముచ్చటగా ఉంటాయి. ఆ చిలుకమ్మ అందాలను కలికి ఆభరణాలుగా మారుస్తున్నారు నేటి డిజైనర్లు. అందుకు తగ్గట్టు అమ్మాయిలు కూడా.. రామ్మా చిలుకమ్మా అంటూ ఆ నగల పట్ల ప్రేమ మొలకల్ని మొలిపిస్తున్నారు. అంతేకాదు, చిటారుకొమ్మన గుసగుసలాడే గువ్వల జంటలు, చిగురుటాకుల మీద సందడి చేసే చిట్టిపిట్టలు.. ఇప్పుడు సొమ్ముల్లో అమరిపోతున్నాయి. 'బర్డ్ ఇన్‌స్పైర్డ్ జువెలరీ' రామచిలుకంత రమ్యంగా అగుపిస్తున్నాయి.చిలుక జోస్యం.. రేపటిని తెలిపే ఓ నమ్మిక. చిలుక కొరికిన జాంపండు.. ఇష్టమైన వారికి తియ్యని కానుక. ఇక, చిలుకమ్మ నగలు కలికి చిలుకల కొలికికి అందమైన జోడీ. అతివ ముస్తాబులో ఇన్నాళ్లూ అగ్రతాంబూలం అందుకున్న నెమలి సొగసుల్ని తోసిరాజని, చిలుకలూ, గువ్వలూ ఆమె కంఠసీమలో కువకువలాడు తున్నాయి. నాజూకు వేళ్లమీద నాట్యమాడుతున్నాయి. కర్ణాభరణాలుగా కనువిందు చేస్తున్నాయి. రంగురంగుల పక్షిరాజ్యానికి ఇప్పుడామె రారాణి. పంచవన్నెల చిలుకలన్నీ ఆమె చెలికత్తెలు. వాటి చిన్నెలన్నీ చిత్రికబట్టి ఆమెను అలంకరించే పనిలో డిజైనర్లు మునిగిపోయారు.'ప్యారట్ జువెలరీ', 'బర్డ్ ఇన్‌స్పైర్డ్ జువెలరీ' పేరిట వస్తున్న ఆభరణాలన్నీ అలా ఆమె కోసం ఆవిష్కరించినవే. ఈ తరహా నగల్లో నెక్లెస్‌లు, గొలుసులు మొదలు చెవిదుద్దులు, లాకెట్లు, ఉంగరాలు, బ్రూచ్‌లు.. ఇలా ఎన్నో రకాలు ఉంటున్నాయి. బంగారంతో చేసినవీ, వజ్రాలు పొదిగిన వాటితో పాటు రంగురంగుల ఎనామిల్‌తో రూపొందించిన ఫ్యాన్సీ నగలూ, స్వరోవ్‌స్కీలాంటి విల ువైన రాళ్లతో చేసిన ముచ్చటైన సొమ్ములూ తయారవుతున్నాయి. నల్లపూసల్లోనూ విహంగాల సోకు విందుచేస్తున్నది. మొత్తానికి చిటారు కొమ్మన చిలుకమ్మా అమ్మాయి నగలో కులుకమ్మా అన్న చందంగా అందాల నగలు ముస్తాబవుతున్నాయి.



# సాహసమే ఆమె పంథా..

%మహిళలు సైన్యంలో తమను తాము నిరూపించుకునే అవకాశాలను దాదాపు పదేళ్ల న్యాయపోరాటం తర్వాత దక్కించుకున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు మహిళలకు పర్మినెంట్ కమిషన్ పొందే అవకాశం కల్పించాలని చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. మహిళా అధికారులకు అనుకూలంగా ఈ తీర్పు రావడం వెనుక ఒక ప్రతిభావంతురాలి కృషి ఉంది. ఆమే ఐశ్వర్యా భాటి. న్యాయవిద్యలో బంగారు పతక గ్రహీత కూడా.. న్యాయస్థానంలో మరో లాయర్ మీనాక్షి లేఖితో కలిసి ఆమె ఈ కేసును వాదించారు. తాజాగా వచ్చిన తీర్పుతో మహిళలు ఆయా విభాగాల్లో కమాండ్ హోదా పొందేందుకు పోటీపడే అవకాశం కూడా లభించింది. దాదాపు 2003 నుంచి మొదలైన ఈ న్యాయపోరాటంలో మహిళలు ఎక్కడా తగ్గలేదు. ఫలితంగా వారు సైన్యంలో శాశ్వత ఉద్యోగాలు పొందేందుకు అవకాశం లభించింది. ఒకప్పుడు షార్ట్ సర్వీస్ కమిషన్ ద్వారా 14 సంవత్సరాలు ఉద్యోగం చేసి సైన్యం నుంచి బయటకు వచ్చాక మరో ఉద్యోగం కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఉండేది. కానీ తాజాగా వచ్చిన తీరు అమలైతే పర్మినెంట్ కమిషన్ మానసికంగా, శారీరకంగా సిద్ధమై అవకాశాలను అందిపుచ్చుకుని శాశ్వత ఉద్యోగం పొందవచ్చు. మహిళా అధికారుల తరఫున ఆమె వాదనలో దిట్ట..సంప్రదాయ రాజ్‌పుత్ కుటుంబానికి చెందిన ఐశ్వర్యకు వివాహం తర్వాత కూడా అత్తింటి నుంచి ప్రోత్సాహం లభించింది. దీంతో ఆమె ఇద్దరు పిల్లల ఆలనాపాలనా చూసుకుంటూనే ప్రాక్టీస్ కొనసాగిస్తోంది. ఇరవై సంవత్సరాల న్యాయవాద వృత్తిలో ఆమె 'ఆధార్ చట్టబద్ధత', వాయుసేనలో మహిళలకు సమానహక్కులు వంటి ప్రతిష్టాత్మక కేసులను వాదించింది.లక్ష్యశుద్ధి ఉంటేనే.. గమ్యాన్ని చేరుకోగలం.. ఎగరడానికి రెక్కలు ఒక్కటే సరిపోవు.. తగిన సాహసం కూడా ఉండాలి.. అని ప్రముఖ న్యాయవాది ఐశ్వర్యా భాటి సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన తరువాత చెప్పిన మాటలు. ఆమె పేరు సుప్రీం కోర్టులో తరచూ మార్మోగిపోతుంటుంది.



న్యాయవాద వృత్తిలో మహిళలు పెద్దగా రాణించలేరని ఎవరైనా అనుకుంటే గనుక ఈమె వాదించేటప్పుడు చూస్తే ఆ అపోహలు పటాపంచలైపోతాయి.

భాటి మాటల్లోనే ఆత్మవిశ్వాసం తొణికసలాడుతుంది. నిర్మాణాత్మకంగా ఆమె వాదనలకు ఎవరైనా ఫిదా అయిపోతారు. అంతర్జాతీయ న్యాయస్థానంలో కులభూషణ్ జాదవ్ కేసు వాదించే ప్యానల్‌లో కూడా భాటి సభ్యురాలు. సైనిక దళాల ప్రత్యేక అధికారాల చట్టంపై అభ్యంతరం చెబుతూ దాఖలైన కేసులోనూ దళాల తరఫున ఆమే వాదించారు. తాజాగా మహిళా ఎస్ఎస్‌సీ అధికారులకు పర్మినెంట్ కమిషన్ ఇవ్వాలంటే ఢిల్లీ హైకోర్టు 2010లో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌పై మహిళా అధికారులకు అనుకూలంగా వాదించారు. ఈ కేసులో మహిళా అధికారులకు అనుకూలంగా సుప్రీం తీర్పు వెలువరించింది. దీంతో సైనిక దళాల్లో నిర్దేశించిన విభాగాల్లో 'కమాండ్ హోదా' పోస్టుల్లో నియామకానికి వీలు కల్పించడం వల్ల పురుష అధికారుల తరహాలో మహిళా అధికారులూ కంపెనీ, బెటాలియన్ వంటి విభాగాలకు నాయకత్వం వహించడానికి వీలవుతుంది.

ఐశ్వర్య చిన్న వయస్సుల్లోనే మంచి పేరు తెచ్చుకున్నారు. జోధ్‌పూర్‌లో ఓ న్యాయవాదుల కుటుంబంలో జన్మించింది ఐశ్వర్య. తండ్రి సుప్రీంకోర్టులో న్యాయవాది. ఆమె సోదరుడు పుష్పేందర్ సింగ్ రాజస్థాన్ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. దీంతో ఐశ్వర్య కూడా న్యాయవిద్య వైపే మళ్లారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో క్యాంపస్ లా సెంటర్ నిర్వహించిన 'ఆల్ ఇండియా మూట్ కోర్ట్' పోటీలో 'బెస్ట్ స్టూడెంట్ అడ్వకేట్'గా నిలిచింది ఐశ్వర్య. జై నారాని వ్యాస్ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యలో బంగారు పతకం సాధించింది. 1999లో ఢిల్లీ హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించింది.గతేడాది మార్చిలో సుప్రీంకోర్టు ఈమెను సీనియర్ అడ్వకేట్‌గా ప్రమోట్ చేసింది. రాజస్థాన్ నుంచి ఈ ఘనత సాధించిన తొలి మహిళ ఈమే కావడం విశేషం. అప్పటికే 2017 నుంచి ఉత్తరప్రదేశ్ అడ్వకేట్ జనరల్‌గా పనిచేస్తున్నారు. అంతేకాదు సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సెక్రటరీగా కూడా రెండు పర్యాయాలు పనిచేసింది. 'న్యాయవాద వృత్తిలో విజయాన్ని ఎప్పుడూ డబ్బుతో కొలవకూడదు. ప్రజల జీవితాల్లో వారు తెచ్చిన మార్పుతో కొలవాలి' అని చెబుతోంది ఐశ్వర్య.

# పోలీస్ టైలర్స్!




రండి.. వచ్చి చూడండి. చూసి నేర్చుకోండి. కత్తిరించడం కష్టం కాదు. నేర్చుకుంటే రానిది లేదు. కుట్టు మెషీన్ మీద కాలు పెట్టండి. మీ కాళ్ల మీద మీరు నిలబడండి. పైసలు సంపాదించండి. పదింతలు సంతోషంగా జీవించండి.. అంటూ పేదింటి ఆడబిడ్డల్ని ఆహ్వానిస్తున్నారు రాచకొండ పోలీసులు. పోలీస్ స్టేషన్ ఆవరణలో కుట్టుపని నేర్పుతున్నారు.చదువు లేదు. పని నైపుణ్యం తెలియదు. ఇంట్లో ప్రోత్సాహం అంతంతమాత్రమే. స్థానికంగా అవకాశాలూ లేవు. ఇలాంటి పరిస్థితుల్లో నాలుగు గోడల మధ్య బతుకీడ్చే మహిళల జీవితాల్ని అధ్యయనం చేయడానికి రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్‌కేఎస్‌కే) సభ్యులు పహాడీషరీఫ్, బాలాపూర్‌లో ఇల్లిల్లూ తిరిగారు. సర్వే చేశారు. సలీమా (షీ టీమ్స్ డీసీపీ), లతా రామసుబ్రహ్మణ్యం (ఇన్ఫోసిస్), పోలీసు అధికారులు నిఖత్, సావిత్రి, వలంటీర్లు జయప్రకాశ్ రాజు, నందిత, కమల్, అమిత్ మరికొందరు ఆ గణాంకాలను విశ్లేషించారు. ఫలితాలు హృదయాలను కదిలించేలా ఉన్నాయి. దాదాపు 1200 కుటుంబాల్లో దారిద్ర్యం తాండవిస్తున్నది. ఏ ఇంటికి వెళ్లినా నలుగురు, అయిదుగురు పిల్లలు. సంపాదించేది మాత్రం ఒక్కరే. చిన్న గదిలో గంపెడు కుటుంబం. ఆ పేదింటిలో మగ్గే తల్లులకు ఉపాధి చూపిస్తామని రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భరోసా ఇచ్చింది.

**సంకల్పానికి పరీక్ష**

ఒక అడుగు ముందుకుపడింది. మరో అడుగు ముందుకేస్తే వాళ్ల జీవితాలూ వేగంగా మారిపోతాయని (అప్పటి) రాచకొండ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్ భావించారు. అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించారు. అమలు బాధ్యత సలీమా (డీసీపీ, షీటీమ్స్), కరుణాకర్ రెడ్డి (షీ టీమ్స్, ఎస్ఐ)కి అప్పగించారు. పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రేకుల షెడ్డు వెలిసింది. అందులో పది కుట్టు మెషీన్లు, కుర్చీలు, లైట్లు, ఫ్యాన్లతో 'ఉమెన్ ఎంపవరింగ్ రూరల్ యాస్పిరెంట్స్ (షీఎరా)' కుట్టుపని శిక్షణ కేంద్రం సిద్ధమైంది. 4 అక్టోబరు 2022న శిక్షణ మొదలైంది. కుట్టుపని నేర్చుకునేందుకు 36 మంది వచ్చారు. కానీ ఎవరు బోధిస్తారు? శిక్షణ కోసం ఇద్దరు ఇన్‌స్ట్రక్టర్లను నియమించారు. 'నాలుగు రోజుల్లోనే ఒక రకం దుస్తులు కుట్టడం నేర్పిస్తాం' అని చెబుతారు ఇన్‌స్ట్రక్టర్ అమీనా బేగం.'మొదటి రెండు రోజులు మార్కింగ్ నేర్పిస్తాం. తర్వాత కత్తిరించడం ప్రాక్టీస్ చేయిస్తాం. ఇక కుట్టడం అనేది మెషీన్ తొక్కినంత సులభం! చక్రం ఎంత స్పీడ్‌గా తిరిగితే డ్రెస్ అంత తొందరగా రెడీ అయిపోతుంది! ఆ తర్వాత మరో డ్రెస్ కోసం మార్కింగ్ నేర్పిస్తాం. ఇలా కుర్తా, పైజమా, పటియాలా, అంబ్రెల్లా టాప్, జాకెట్లు, పరికిణీలు, గౌన్లు, ఫ్రాక్‌లు కుట్టడం అలవాటు చేస్తాం. చివర్లో డీఆర్‌డీఏ అధికారులు టైలరింగ్ టెస్ట్ పెట్టారు. అందరూ పాసయ్యారు!' అని మొదటి బ్యాచ్ ముచ్చట్లు చెప్పారు అమీనా బేగం. ఉత్తీర్ణులకు సర్టిఫికెట్‌తోపాటు ప్రభుత్వమే ఉచితంగా కుట్టు మెషీన్లు ఇచ్చింది! వాళ్లంతా ఇప్పుడు ఇంటి దగ్గరే నాలుగు రూపాయలు వెనకేసుకుంటున్నారు.


**చిన్న కుటుంబం..**

కుట్టుపని శిక్షణ కోసం వచ్చే యువతుల కుటుంబాల్లో.. ఆటోడ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, పెయింటర్లుగా పనిచేస్తున్నవారే ఎక్కువ. కొంతమంది వీధి వ్యాపారులూ ఉన్నారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 16 మందిలో అఫ్రీన్ బేగం ఒకరు. ఆమె పహాడీ షరీఫ్‌లో ఉంటున్నది. పదో తరగతి పాసైంది. పెళ్లి తర్వాత చదువు ఆగిపోయింది. భర్త సంపాదన కుటుంబ ఖర్చులు, పిల్లల స్కూల్ ఫీజులకే సరిపోతుంది. ఇరుకిరుకు గదిలో ఉంటున్నారు. ఇంటి దగ్గరే టైలరింగ్ పని చేసుకోవడానికి వాళ్లాయన ఒప్పుకొన్నాడు. క్లాసులకూ పంపిస్తున్నాడు. ఇప్పుడామె సంతోషానికి హద్దుల్లేవ్! 'మా బంధువుల్లో ఆడవాళ్లెవరూ సంపాదనా పరులు కాదు. నాతోనే మొదలు. నేను కూడా సంపాదిస్తాను కాబట్టి పిల్లల్ని బాగా చదివించు కుంటా. మంచి ఇల్లు కట్టుకుంటా. నన్ను చూసి మా ఆడబిడ్డ కూడా నేర్చుకోవాలనుకుంటున్నది.

వచ్చే బ్యాచ్‌లో చేరతానని చెప్పింది. మా పిల్లకు టైలర్ పని వచ్చని మా అమ్మ అందరితో సంతోషంగా చెప్పుకొంటున్నది. రేపు నా పిల్లలు కూడా అంతే సంతోషంగా ఉంటారు' అంటూ అఫ్రీన్ బేగం మురిసిపోతున్నది! ఆడవాళ్లూ పని చేస్తే వేడినీళ్లకు చన్నీళ్లు తోడైనట్టు పేదింటి కష్టాలు తీరిపోతాయని మగవాళ్లూ ప్రోత్సహిస్తున్నారు. కారు చీకట్లలో కాంతి రేఖలాంటి 'షీ ఎరా' ప్రభావం మొదలైంది! వేయి మైళ్ల ప్రయాణమైనా ఒక్క అడుగుతో మొదలవుతుందన్నట్టు.. నస్రీన్ బేగం గడప దాటి కుట్టు మెషీన్ మీద కాలుపెట్టింది. 'కుట్టు పని నేర్చుకున్న తర్వాత.. మళ్లీ కాలేజీకి వెళ్తాను. బాగా చదువుకుని డాక్టర్ అవుతా' అంటున్నది. ఇక్కడికి వచ్చినప్పటి నుంచీ జీవితంలో ఎదగాలనిపించిందట. పది పాస్ అయింది. ఆమె అన్నయ్య ఈ మధ్యే దుబాయ్ నుంచి వచ్చాడు. తన సాయంతో కాలేజీకి వెళ్లి చదువుకుంటానని నస్రీన్ చెప్పింది. తొలి బ్యాచ్ కొన్ని జీవితాలను మార్చింది, రెండో బ్యాచ్ కూడా అనేక జీవితాల్లో వెలుగులు నింపింది. ఇక మూడో బ్యాచ్ వంతు. కుట్టుపని, పట్టుదల.. రెండూ ఉంటే ఇక తిరుగేముంది. ఆర్థిక విజయం దిశగా తొలి అడుగే.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
గురువారం 12 జూన్ 2025

# బీపీ ఉన్నట్టు ఎలా తెలుస్తుంది..?





ఆరోగ్యవంతులకు రక్తపోటు 120/80కి మించి ఉండరాదు. కానీ, నేడు మధ్య వయసు దాటిన చాలా మందిలో బీపీ ఈ లెవల్స్ కు పైనే ఉంటోంది. అది కొంత కాలానికి హైపర్ టెన్షన్ గా మారుతోంది. జీవన విధానం మారిపోయింది. ఉద్యోగం, ఇంట్లోనూ రకరకాల ఒత్తిళ్ల కారణంగా బీపీ నియంత్రణ దాటుతోంది. రక్తపోటు నియంత్రణలో ఉంచుకోకపోతే ధమనులను దెబ్బతీస్తుంది. శరీరంలోని కీలక అవయవాలపై ప్రభావం చూపెడుతుంది. అందుకే వైద్యుడి సూచనల మేరకు బీపీ నియంత్రణలో ఉంచుకోవడానికి మందులు వాడాల్సి ఉంటుంది. బీపీ ఎంతుంటుందో క్రమం తప్పకుండా పరీక్షించుకోవాల్సి ఉంటుంది.

**ఏందుకు ఈ రక్తపోటు...?**


గుండె నుంచి రక్తాన్ని ధమనులు శరీరంలోని అన్ని భాగాలకు తీసుకెళతాయి. గుండె రక్తాన్ని చాలా ఒత్తిడితో పంప్ చేస్తుంది. దాంతో అది వేగంగా ధమనుల ద్వారా ప్రయాణం చేస్తుంది. ఈ ఒత్తిడినే రక్తపోటు అంటారు. బ్లడ్ ప్రజర్ అందరిలోనూ ఉంటుంది. 120/80కు తక్కువగా ఉన్నంత వరకూ ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు రావు. కానీ ఈ ఒత్తిడి పెరిగిపోతేనే ఎన్నో రకాల సమస్యలు మొదలవుతాయి. 120/80కు మించి 140/90 లోపు ఉంటే దాన్ని ప్రీ హైపర్ టెన్షన్ గా చెబుతారు. అదే 140/90 అంతకంటే ఎక్కువ ఉంటే స్టేజ్ 1 హైపర్ టెన్షన్ (అధిక రక్తపోటు) గా చెబుతారు. 160/100 కంటే ఎక్కువ ఉంటే స్టేజ్ 2 హైపర్ టెన్షన్ గా, అంతకంటే అధికంగా ఉంటే తీవ్ర సమస్యగా పరిగణించాలి. 60 ఏళ్లు దాటిన వారికి 150/90 ఉంటేనే హైపర్ టెన్షన్ ఉన్నట్టు అర్థం చేసుకోవాలి. అదే విధంగా ఈ రక్తపోటు 85/55 వరకు తగ్గినా ఇతరత్రా ఎలాంటి లక్షణాలు లేకుంటే కంగారు పడక్కర్లేదు. తక్కువగా ఉండి కళ్లు తిరుగుతున్నా, తల తిరుగుతున్నా, మూర్ఛిల్లుతున్నా, ఏకాగ్రత లేకపోయినా, కళ్లు బైర్లు కమ్ముతున్నా, వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లాలి. హైపర్ టెన్షన్ ఉన్న సమయంలో తలపోటు, తల వెనుక మెడపై భాగంలో బాగా లాగినట్టు ఉండడం, చిరాకు, కోపం తదితర లక్షణాలు కొందరిలో కనిపించవచ్చు. కొంత మందిలో పైకి ఎలాంటి లక్షణాలు కనిపించవు.

**హైపర్ టెన్షన్ ఉంటే వైద్యుడి చెకప్ అవసరం**



హైపర్ టెన్షన్ ఉన్నవారు ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి. అప్పుడు మీ వైద్య చరిత్ర, ఏవైనా గుండె జబ్బులు ఉన్నాయా, పొగ తాగే అలవాటు ఉందా తదితర సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. కొలెస్టరాల్, డయాబెటిస్ ఉందేమోనన్న అనుమానంతో రక్త పరీక్షలకు సిఫారసు చేస్తారు. దీనికితోడు వైద్యులు స్టెతస్కోప్ తో హృదయ స్పందనలను పరిశీలిస్తారు. వేగంగా కొట్టుకుంటుంటే ధమనుల పరిస్థితిని తెలుసుకునేందుకు ఈసీజీ, ఎకో, అల్ట్రాసౌండ్ పరీక్షలను సూచించవచ్చు. దీంతో ముందస్తుగా గుండె సంబంధిత సమస్యల బారిన పడకుండా జాగ్రత్తపడవచ్చు.

**ఇంట్లో**



**బీపీ మానిటర్ ఉంటే సేఫ్**

ప్రీ హైపర్ టెన్షన్ లేదా హైపర్ టెన్షన్ సమస్య ఉంటేనే బీపీ మానిటర్ అవసరం అన్న భావన ఉంటే దాన్ని చెరిపేయండి. ఇంట్లో బీపీ మానిటర్ ఉంటే రక్తపోటు నియంత్రణ తప్పకుండా ముందుగానే కట్టడి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. 25 ఏళ్ల వయసు దాటిన వారందరూ నెలకోసారి అయినా బీపీ చూసుకోవడం ద్వారా అది నియంత్రణలో ఉన్నదీ, లేనిదీ తెలుస్తుంది. ప్రారంభంలోనే డాక్టర్ ను సంప్రదించి సూచనల మేరకు జీవన విధానాన్ని మార్చుకోవడం ద్వారా హైపర్ టెన్షన్ గా మారకుండా జాగ్రత్త పడవచ్చు. సిస్టోలిక్ ప్రజర్ 180 నుంచి 200 పాయింట్లు దాటితే వారి శరీర ధర్మాన్ని బట్టి పక్షవాతం బారిన పడే ప్రమాదానికి చేరువ అవుతున్నట్టు గుర్తించాలి. శరీరంలో తీవ్ర సమస్య ఉందని తెలుసుకోవాలి. హైపర్ టెన్షన్ ఉన్నవారు ఉదయం వేళ బీపీ మానిటర్ తో రోజుకు ఒక్కసారి అయినా చెక్ చేసుకోవడం ద్వారా ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. స్ట్రోక్ కు గురయ్యే ప్రమాదం ఉన్నవారికి ఉదయం బీపీ ఎక్కువగా ఉంటుందట. వీలుంటే హైపర్ టెన్షన్ బాధితులు ఉదయం, సాయంత్రం కూడా పరీక్షించుకోవడం క్షేమదాయకం.

**బీపీ మానిటర్లలో రకాలు...**

డిజిటల్, మాన్యువల్ అని రెండు రకాల బీపీ పరీక్షా యంత్రాలు అందు బాటులో ఉన్నాయి. మాన్యువల్ అయితే అందులో పాదరసంతో కూడిన స్కేల్ కు ఓ ఎయిర్ బ్యాగ్ (కఫ్) ను పైపు ద్వారా అనుసంధానించి దాన్ని చేతి భుజం కింద కట్టుకోవాలి. 180 పాయింట్ల వరకు గాలి పంప్ చేసి నిదానంగా విడిచిపెట్టాలి. ఆ తర్వాత చేయి మడత భాగంలో కఫ్ కింద స్టేతస్కోప్ ను ఉంచడం ద్వారా బీపీ ఎంతుందో తెలుసుకోవచ్చు. అదే డిజిటల్ అయితే, ఇంత శ్రమ ఉండదు. చేతి పై భాగంలో కఫ్ కట్టేసి బటన్ నొక్కేస్తే చాలు. దానంతట అదే పౌచ్ లోకి గాలిని పంపిస్తుంది. వెంటనే బీపీ ఎంతుందో మానిటర్ లో అంకెల రూపంలో కనిపిస్తుంది. డిజిటల్ లో కూడా మూడు రకాలు ఉన్నాయి. అప్పర్ ఆర్మ్, రిస్ట్, ఫింగర్ బీపీ మానిటర్లు. అప్పర్ ఆర్మ్ అంటే భుజం కింద చేతికి పై భాగంలో కట్టుకునేది. రిస్ట్ కు కట్టుకుని పరీక్షించుకునే దానిని రిస్ట్ మానిటర్ గా పేర్కొంటారు. వేలుకి కట్టుకునే మానిటర్ ఫింగర్ మానిటర్.

**వైర్ లెస్**

వైర్ లెస్ గా పనిచేసేవి కూడా ఉన్నాయి. కఫ్ ను చేతికి కట్టుకోవాలి. బ్లూటూత్ ద్వారా యాండ్రాయిడ్ లేదా ఐఫోన్ లో బీపీ ఎంతుందో చూసుకోవచ్చు. క్వార్డియో, ఐ హెల్త్ తదితర బ్రాండ్లు ఈ రకం మానిటర్లను విక్రయిస్తున్నాయి. ఇందులో ఐ హెల్త్ మానిటర్ ధర ఫ్లిప్ కార్ట్ లో రూ. 5వేలు.

**ఫలితాల్లో కచ్చితత్వం**

వైద్యులు నాణ్యమైన, ప్రమాణాలతో కూడిన బీపీ మానిటర్లను ఉపయోగిస్తుంటారు. మరి ఇంట్లో పరీక్షించుకోవడానికి సౌకర్యంతో పాటు ఫలితాల కచ్చితత్వం కూడా అవసరం. డిజిటల్ లో రిస్ట్ మానిటర్లు కంటే హృదయానికి దగ్గరగా చేతికి కట్టే అప్పర్ ఆర్మ్ మానిటర్లలో ఫలితాల కచ్చితత్వం ఎక్కువ. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా అప్పర్ ఆర్మ్ డిజిటల్ మానిటర్లను మాత్రమే సిఫారసు చేస్తోంది. రిస్ట్, వేలికి ధరించే బీపీ మానిటర్లలో ఫలితాల కచ్చితత్వం తక్కువ కనుక వాటిని సూచించలేదు. ఇక సంప్రదాయ బీపీ మానిటర్ లోనూ ఫలితాలు కచ్చితంగానే ఉంటాయి. డిజిటల్ బీపీ మానిటర్లలో బీపీ ఎక్కువగా ఉంటే రెడ్ కలర్, సాధారణంగా ఉంటే గ్రీన్ కలర్ లో ఫలితాలు కనిపించే సౌకర్యం ఉంది. హైపర్ టెన్షన్ రేంజ్ లో ఉంటే హెచ్చరించే మెషిన్లు కూడా ఉన్నాయి. గతంలో చూసుకున్న రీడింగ్స్ ను భద్రపరిచే సౌలభ్యం కూడా అన్నింటిలో ఉంటోంది. సుమారు 100 నుంచి 200 వరకు రీడింగ్స్ స్టోర్ అయి ఉంటాయి. వైద్యుడు దగ్గరకు వెళ్లినప్పుడు చూపించేందుకు ఈ డేటా ఉపయోగకరంగా ఉంటుంది.

**కఫ్ సైజు**

కఫ్ సైజు చేతికి సరిపోయే విధంగా ఉండాలి. అలాగే సరిగా ధరించాలి. అప్పుడే కచ్చితమైన రీడింగ్ వస్తుంది. పిల్లలకు, పెద్దలకు ఒకే సైజు కఫ్ సరిపోదు. అందుకే వాడే కఫ్ సరిపోకపోతే పెద్దల కోసం మరొకటి కొనుగోలు చేసుకుంటే సరి. కఫ్ లలో స్మాల్, మీడియం, లార్జ్ సైజులు ఉంటాయి. స్మాల్ అంటే 7.1నుంచి 8.7 అంగుళాల మేర కఫ్ పొడవు ఉంటుంది. మీడియంలో 8.8 నుంచి 12,8 అంగుళాలు, లార్జ్ లో 12.8 నుంచి 18 అంగుళాల మేర ఉంటుంది. ఎక్కువ శాతం బీపీ మానిటర్లు మీడియం సైజు కఫ్ తో విక్రయానికి వస్తుంటాయి.

**అడాప్టర్లు ఉన్నవి అయితే బెటర్**

డిజిటల్ మానిటర్లు బ్యాటరీల సాయంతో పనిచేస్తాయి. బ్యాటరీలతోపాటు అడాప్టర్లతో పనిచేసేవి కూడా ఉన్నాయి. అడాప్టర్ అయితే నేరుగా కరెంట్ ప్లగ్ పిన్ కు అనుసంధానించుకుని పరీక్షించుకోవచ్చు.

**సైలంట్ కిల్లర్. రక్తపోటు (బ్లడ్ ప్రజర్/బీపీ)కి మరోపేరు. బీపీని నియంత్రణలో ఉంచుకోకపోతే అది ఎన్నో సమస్యలకు కారణమవుతుంది. హార్ట్ ఎటాక్, పక్షవాతం, కిడ్నీ ఫెయిల్యూర్ బారిన పడే ప్రమాదం ఉంటుంది. మరి బీపీ నియంత్రణలో ఉందా? లేదా? అన్నది ఎలా తెలుస్తుంది...? బీపీ మానిటర్ ద్వారా క్రమం తప్పకుండా పరీక్షించుకుంటే సరి. అందుకోసం ఆస్పత్రి చుట్టూ తిరగడం కంటే ఓ మంచి బీపీ మానిటర్ ను ఇంట్లో ఉంచుకోవడం ఉపయోగకరం. మరి కొనే ముందు పరిశీలించాల్సిన విషయాలు ఉన్నాయి. అలాగే, బీపీ గురించి చాలా విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.**

**గుడ్డు పోషకాల నిలయం. ఇందులో మాంసకృత్తులు (ప్రోటీన్), అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, ఖనిజాలు దండిగా ఉంటాయి. గుడ్డు తింటే బరువు పెరుగుతుందని చాలామంది భావిస్తుంటారు. దీనికి కారణం పచ్చసొనలోని కొలెస్ట్రాలే.**

# గుడ్డెందుకు తినాలి?



అయితే గుడ్డులో కొలెస్ట్రాల్ స్థాయులు ఎక్కువగా ఉన్నప్పటికీ.. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు అంత ఎక్కువగా ఏమీ పెరగటం లేదని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో కేలరీలు తక్కువ. పైగా చాలాసేపటి వరకు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఫలితంగా త్వరగా ఆకలి వేయదు. ఇలా ఇది పరోక్షంగా బరువు తగ్గటానికీ తోడ్పడుతుందన్నమాట.


కణాల పనితీరు, వాటి ఎదుగుదల, శక్తిని అందించటంతో పాటు శరీరంలో జరిగే పలు జీవక్రియలకు అవసరమైన పోషకాలు గుడ్డుతో లభిస్తాయి.

దీని పచ్చసొనలోని ఐరన్ మన శరీరం తేలికగా గ్రహించటానికి అనువుగానూ ఉంటుంది.

గుడ్డులోని ల్యూటీన్ అనే యాంటీ ఆక్సిడెంటు కంటి జబ్బుల ముప్పు తగ్గటానికి తోడ్పడుతుంది. వృద్ధాప్యంలో మెదడు ఆరోగ్యంగా ఉండటానికీ ఇది దోహదం చేస్తుంది.


రోజుకు ఒక గుడ్డు తినేవారిలో పక్షవాతం ముప్పు 12 శాతం వరకు తగ్గుతున్నట్టు ఒక పరిశోధనలో వెల్లడైంది.

# పొటాషియం తగ్గితే..



ఖనిజ లవణాల్లో ఒకటైన పొటాషియం మనకు ఎంతగానో తోడ్పడుతుంది. నాడులను, కండరాలను నియంత్రించటం దగ్గర్నుంచి.. ఆహారం జీర్ణం కావటం వరకూ ఎన్నో పనుల్లో పాలు పంచుకుంటుంది. అందుకే పొటాషియం లోపిస్తే కండరాలు పట్టేయటం, గుండె కొట్టుకునే వేగం మారిపోవటం, చర్మం పొడిబారటం, మొటిమలు, అజీర్ణం వంటి సమస్యలెన్నో ముంచుకొస్తాయి. పొట్టుతీయని ధాన్యాలు, మాంసం, చిక్కుళ్లు, పండ్లు, కూరగాయల్లో పొటాషియం దండిగా ఉంటుంది. ముఖ్యంగా అరటిపండు, చిలగడదుంపలతో పుష్కలంగా లభిస్తుంది. అందుకే పండ్లు, కూరగాయలు అంతగా తినకుండా చిప్స్ వంటి చిరుతిళ్లు ఎక్కువగా తినేవారిలో దీని లోపం ఎక్కువగా చూస్తుంటాం.

# బ్యాక్టీరియా 'ఆయుష్షు'!



మన ఆరోగ్యం విషయంలో పేగుల్లోని బ్యాక్టీరియా చాలా కో ల క పాత్ర పోషిస్తుంది. సంక్లిష్ట పిండి పదార్థాలను జీర్ణం చేయటం దగ్గర్నుంచి రోగనిరోధకవ్యవస్థకు తర్ఫీదు ఇవ్వటం వరకూ ఎన్నెన్నో పనులు నిర్వర్తిస్తుంది. అంతేనా? ఇది ఆయుష్షు పెరగటానికీ తోడ్పడుతున్నట్టు తాజాగా బయటపడింది. వృద్ధుల ఆరోగ్యం మెరుగ్గా ఉండటానికీ పేగుల్లోని బ్యాక్టీరియాకూ గణనీయమైన సంబంధం కనబడుతుండటమే దీనికి నిదర్శనం. మంచి ఆరోగ్యంగా ఉన్న 90 ఏళ్ల వృద్ధుల్లో కూడా యువ ఆరోగ్యవంతుల పేగుల్లో మాదిరిగానే బ్యాక్టీరియా రకాలు కనబడుతున్నట్టు తేలింది మరి. వృద్ధుల ఆరోగ్యానికి బ్యాక్టీరియా దోహదం చేస్తోందా? ఆరోగ్యవంతుల పేగుల్లో మంచి బ్యాక్టీరియా ఉంటోందా? అనేది స్పష్టంగా తెలియనప్పటికీ.. ఈ రెండింటికీ లంకె ఉండటం మాత్రం నిజమని పరిశోధకులు పేర్కొంటున్నారు. అంటే రక్తనాళాల ఆరోగ్యానికి కొలెస్ట్రాల్ మాదిరిగానే వృద్ధుల ఆరోగ్యానికీ పేగుల బ్యాక్టీరియాను జీవసూచికగా భావించవచ్చన్నమాట. అందువల్ల పెరుగు, పులియబెట్టిన పదార్థాల వంటి ప్రొబయోటిక్స్ తీసుకోవటం మంచిది. ఇవి పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందటానికి తోడ్పడతాయి. ప్రొబయోటిక్స్ కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి, కొన్నిరకాల క్యాన్సర్ల బారినపడకుండా చూస్తాయి. అందువల్ల ఇవి ఆరోగ్యంగా ఉండటానికి, ఆయుష్షు పెరగటానికి దోహదం చేసే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.

# ముందస్తు నెలసరికి పాల రక్ష!



కొందరికి కాస్త త్వరగా నెలసరి నిలిచిపోతుంటుంది (మెనోపాజ్). దీంతో ఎముకలు గుల్లబారటం, గుండెజబ్బుల వంటి సమస్యల ముప్పు మరింత పెరుగుతుంది. అయితే క్యాల్షియం, విటమిన్ డి ఎక్కువగా తీసుకోవటం ద్వారా ఇలా త్వరగా మెనోపాజ్ ముంచుకొచ్చే ముప్పును తగ్గించుకోవచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి. గుర్తించాల్సిన విషయం ఏంటంటే– మాత్రల కన్నా క్యాల్షియం, విటమిన్ డి దండిగా గల ఆహారం తీసుకోవటం మూలంగానే ఈ ఫలితం కనబడుతుండటం. ముఖ్యంగా పాలు, పెరుగు వంటి పాల ఉత్పత్తులతో ఇంకాస్త ఎక్కువ ప్రయోజనం చేకూరటం. పాలు, పెరుగు, మజ్జిగ వంటి వాటితో లభించే విటమిన్లు, కొవ్వులు, హార్మోన్లు (ప్రొజెస్టిరాన్, ఈస్ట్రోజెన్ వంటివి) మాత్రల్లో ఉండకపోవటమే దీనికి కారణమని పరిశోధకులు భావిస్తున్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
గురువారం 12 జూన్ 2025

# పర్యాటక పండుగలు

పండుగలంటే దసరా, దీపావళిలే కాదు.. పండుగలంటే చాలా పండుగలున్నాయి. సాంప్రదాయ పండుగలు కొన్ని సాంస్కృతిక పండుగలు ఇంకొన్ని, పర్యావరణ పండుగలు కొన్నయితే, సాహిత్య పండుగలు ఇంకొన్ని.. ఇలాగే పర్యాటక పండుగలు కూడా జరుగుతాయి. మనకు తెలియని ఆ పండుగలేంటో చూద్దామా..భారతదేశవ్యాప్తంగా నిత్యం ఏదో ఒక సాంస్కృతిక సంగీత పండుగలు జరుగుతూనే ఉంటాయి. కొన్ని మతాలకు సంబంధించినవి అయితే ఇంకొన్ని కులాకు సంబంధించినవి. కొన్ని ప్రాంతాలకు సంబంధించినవి అయితే మరిన్ని వైవిధ్యాలకు సంబంధించినవి. అయితే ఈ ఉత్సవాలు ఉత్సాహాన్ని ఇచ్చేవిగా ఉంటాయి. అందుకోసం విదేశాల నుంచి కూడా వస్తుంటారు. సీజన్లను బట్టి రంగురంగుల అలంకరణలు చేసుకొని ఆకర్షిస్తుంటాయి. ప్రయాణాలను వివరించాలంటే, విశ్లేషించాలంటే అవి చేసి ఉండాలి. ప్రయాణాలు చేసేవాళ్లు తమ జీవితాన్ని సునాయసంగా బతికేస్తారని పలు అధ్యయనాలు వెల్లడించాయి. మానవ జీవితంలో ప్రయాణమనేది అతి ఉత్తేరపరిచే అంశంగా కూడా పలువురు అభిప్రాయపడ్డారు.





### దుంగరి మేళ, మనాలి

భూతల స్వర్గంగా పిలిచే మనాలిలో ఏడాది మొత్తం ఏదో ఒక ఉత్సవం జరుగుతూనే ఉంటుంది. అక్కడ నిత్యం పర్యాటకుల రద్దీతో పండుగ వాతావరణం కనిపిస్తూనే ఉంటుంది. మరీ ముఖ్యంగా మనాలీలో జరిగే దుంగరి మేళలో సంస్కృతి సంప్రదాయాలు వెల్లివిరుస్తాయి. మంచుకురుస్తుంటే కొండప్రాంతాల్లో ఉండే ప్రజలు అంతా ఏకమై జరిపే ఈ పండుగకు అతిథులు వేల సంఖ్యలో వస్తుంటారు. దుంగరి అడవిలో ఉండే హదింబా అమ్మవారి జాతరకు పర్యాటకులు కిక్కిరిసిపోతారు.



### కొట్టియూర్ ఉత్సవం, కేరళ

అందమైన అటవీప్రాంతంలో ప్రయాణం చేస్తుంటే రోడ్ల పక్కల ఏనుగులు, జింకలు పరుగెడుతుంటాయి. దట్టమైన అడవిలో ఉండే ప్రశాంతమైన వాతావరణంలో ఒక్కసారిగా గుడిగంటలు మోగుతుంటే భక్తి పారవశ్యంలో మునిగిపోతారు అక్కడికి వెళ్లిన వాళ్లు. బెంగళూరు, మైసూర్ నుంచి వెళ్లే సందర్శకులు ఎక్కువ కనిపిస్తారు. వైశాఖ మహోత్సవంగా పిలువబడే ఈ పండుగ మే నుంచి జూన్ మధ్య కాలం వరకు జరుగుతుంది. సమ్మర్ హాలీడేస్‌లో వెళ్లేవాళ్లు కొట్టియూర్ ఉత్సవాలకు వెళ్తే మరిచిపోలేని మధురానుభూతిని పొందుతారు.

### సమ్మర్ ఫెస్టివల్, ఊటి

మంచు కొండల మధ్య జరిగే ఊటి సమ్మర్ ఫెస్టివల్ ఎవర్‌గ్రీన్ ప్రకృతి పండుగ. విదేశీయులు, ఊటి చుట్టుపక్కల ఉండే అడవిబిడ్డలు ఈ పండుగలో ఎక్కువ పాల్గొంటారు. అడవుల్లో పండించిన పంటలను అక్కడ అమ్మకానికి ఉంచుతారు. ప్రకృతి ఇచ్చే అరుదైన జాతి పండ్లు, కాయలు, మొక్కలను ఇక్కడ ప్రదర్శనకు ఉంచుతారు. మే నెల మొత్తం జరిగే ఈ సమ్మర్ ఫెస్టివల్‌లో రోజూ ఏదో ఒక కార్యక్రమం జరుగుతూనే ఉంటుంది.



### పోలో ఫెస్టివల్,లడఖ్

ఇదొక క్రీడా ఉత్సవం. జూలై 11న ప్రారంభం అయి 17న ముగుస్తుంది. ఆరవ లడఖ్ పోలో ఫెస్టివల్‌లో ఈసారి గుర్రపు పందాలతో పాటు జానపద నృత్య సంగీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు, ఆర్చరీ వంటి పోటీలను నిర్వహించనున్నారు. చుట్టూ మంచు పర్వతాలు మధ్యలో ఉన్న చుసోత్ గ్రామంలో ఈ క్రీడా పండుగ జరుగనున్నది. మైనస్ డిగ్రీల చలిలో గుర్రాలు పరుగెడుతుంటాయి.




### సాగ దావ, సిక్కిం

టిబెటియన్ క్యాలెండర్ ప్రకారం నాలుగో నెలలో జరిగే ఈ ప్రకృతి ఉత్సవం ఘనంగా జరుగుతుంది. జూన్ 17న ప్రారంభం కానున్న సాగ దావ ఉత్సవాలను సర్వం సిద్ధం చేస్తున్నారు నిర్వాహకులు. సాఖ్యముని పుట్టిన సందర్భంగా ఈ పండుగను జరుపుతారు. ఈ నెలలో మాంసం తినకుండా జంతువులను చంపకుండా నిష్ఠతో పవిత్రంగా ఉంటారు. కొందరు పావురాలను గాల్లోకి ఎగురవేసి శాంతిని కోరుతారు. ఈ నెలలో ప్రశాంతంగా ఉండడానికి ప్రయత్నిస్తే పాపాలన్నీ పోతాయని వారి నమ్మకం. మొక్కులు ఉన్నవారు రంగు రంగుల బట్టలతో తయారు చేసిన జెండాలను కడతారు.



### సమ్మర్ ఫెస్టివల్, షిమ్లా

వేసవిలో విరామం కోరుకునే వాళ్లు షిమ్లాకు వెళ్లి తీరాలి. ఎండాకాలంలో అక్కడ జరిగే పలు ఉత్సవాలు దేశం నలుమూలల నుంచి వచ్చే సందర్శకులు ఇక్కడ సేదతీరుతారు. 19వ శతాబ్దం నాటి చర్చిలను చూసి ఇక్కడి ప్రకృతిని ఆస్వాదిస్తారు. ముఖ్యంగా షిమ్లాలో సమ్మర్ ఫెస్టివల్‌లో ప్రదర్శించే ఆహారం ఇంకెక్కడా లభించదు. షిమ్లాలో ఉండే కట్టడాలు, ఎత్తైన కొండలు, జలపాతాలు, ఆలయాలను సందర్శించాలంటే ఒక్కరోజు చాలదు. కేవలం షిమ్లా కాకుండా చుట్టు పక్కల ఉండే దర్శనీయ ప్రాంతాలకు కూడా వెళ్లాల్సి ఉంటుంది.



# ప్రకృతిని వీక్షిసూ..అనుభూతిని ఆస్వాదిస్తూ

**రైలు ప్రయాణమంటే తొందరగా, సురక్షితంగా గమ్యానికి చేర్చే మార్గం ఒక్కటే కాదు. దూర ప్రయాణాలను దగ్గరే చేసే మార్గం అంతకన్నా కాదు. ప్రయాణం చేస్తూ ప్రకృతిని వీక్షిస్తూ అనుభూతిని ఆస్వాదిస్తూ ఈ రైలు మార్గాల గురించి చదివేయండి. క్షణాలు నిమిషాలుగా, నిమిషాలు గంటలుగా, గంటలు రోజులుగా, రోజులు నెలలుగా క్యాలెండర్లు మారుతున్నాయి. కన్నుమూసి తెరిచేలోపు గడిచిపోవాల్సినవి గడిచిపోయి జ్ఞాపకాలుగా మిగిలిపోతున్నాయి. మనం గడిపిన క్షణాలు గొప్పగా ఉండాలంటే ప్రయాణాలు చేయాలి. గొప్ప ప్రయాణాలు గొప్ప జ్ఞాపకాలను ఇస్తాయి. ప్రయాణాలను, ప్రకృతిని ఇష్టపడే వాళ్లు జీవితంలో ఒక్కసారైనా ఇలాంటి రైలు ప్రయాణం చేయాలి. ప్రపంచంలో ఉన్న అత్యద్భుతమైన రైలు ప్రయాణాలివి..**

### గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్

జెర్మాట్, సెయింట్ మోరిట్జ్ ప్రాంతాలను కలుపుతూ స్విట్జర్లాండ్‌లో నిర్మించిన అత్యంత అందమైన రైలు వంతెన మార్గమిది. దీనికి గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్ వే అని పేరు పెట్టారు. ఈ దృశ్యాన్ని చూడడం కంటే వెళ్లి అక్కడ ప్రయాణిస్తే బాగుంటుంది. ఈ దారి గుండా ప్రయాణిస్తే 91 సొరంగాలుంటాయి. 291 వంతెనలుంటాయి. గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్‌లో ఉన్న ఈ వంతెన సముద్ర మట్టానికి 6706 ఫీట్ల ఎత్తు ఉంటుంది. ఆరు పిల్లర్లు కలిగిన ఈ వంతెన చూడగానే ఆకర్షిస్తుంది.



### ది హాన్

ప్రపంచంలో ఎక్కడా చూడని ప్రకృతి అందాలు ఈ ప్రయాణంలో చూడొచ్చు. ఆస్ట్రేలియాలోని ది హాన్ ట్రావెల్స్ నుంచి డార్విన్, ఆడిలైడ్ వరకు ప్రయాణించవచ్చు. ఇది సుమారు రెండు వేల కిలోమీటర్ల దూరం ఉంటుంది. సారవంతమైన ఎర్రనేలల మీద కనుచూపు మేర ఉండే మైదానాలలో నుంచి ఈ ప్రయాణం సాగుతుంది.

### ఫస్ట్ ప్యాసేజ్

పర్వతారోహకులు ఎక్కువగా వెళ్లే మార్గమిది. ఫస్ట్ ప్యాసేజ్ ఆఫ్ వెస్ట్ అని ఈ మార్గాన్ని పిలుస్తారు. ఎత్తైన పర్వతాలు, చుట్టూ పొగమంచు, కనుచూపు మేర కనిపించే అందమైన ప్రకృతి అందాల నెలవిది. సౌత్ బ్రిటిష్ కొలంబియా వాంకోవర్ మధ్య ఉన్న ఈ రైలు మార్గం అత్యంత సుందరమైన రైలు మార్గాలలో ఒకటి. నగరాలు, గ్రామాలతో సంబంధం లేకుండా దట్టమైన అడవుల మధ్య నుంచి రైలు వెళుతుంది. మధ్యలో కనిపించే సరస్సులు, చీకట్లో తారసపడే నగరాలు ఊహకు అందని అనుభవాన్నిస్తాయి.



### ట్రాన్స్- సైబీరియన్

ప్రపంచంలోనే అతి పొడవైన రైలు మార్గాల్లో ఇది ఒకటి. రష్యా రాజధాని మాస్కో పశ్చిమాన ఉనన టెర్మినస్ వద్ద ప్రారంభమై, ట్రాన్స్ - సైబీరియరన్ ఉరల్ పర్వతాలపై నుంచి సైబీరియన్ అడవులను దాటుతూ వెళ్లాల్సి ప్రయాణమిది. ఇది రష్యా మొత్తం విస్తరించి ఉంటుంది. ప్రారంభమైన చోటు నుంచి గమ్యానికి చేరడానికి ఎనిమిది రోజులు పడుతుంది. ప్రపంచంలో అతిపెద్ద మంచి నీటి సరస్సు అయిన బైకాల్ మీది నుంచి ఈ కూడా ప్రయాణం సాగుతుంది.



### ట్రాన్స్ ఆల్పైన్

న్యూజీలాండ్‌లని సౌత్ ఐలాండ్స్, క్రైస్టర్చ్ నుంచి ట్రాన్స్ ఆల్పైన్‌ల వరకు వెళ్లే రైలు ప్రయాణం అరణ్యాల మీదుగా వెళ్తుంది. ఉష్ణమండలాలు, వర్షారణ్యాలనుకూడా చూడొచ్చు. స్కాట్లాండ్‌లోని అతిపెద్ద నగరమైన గ్లాస్గో పట్టణంలో ఉన్న రైలు మార్గం ప్రయాణీకులను ఆకట్టుకుంటుంది. మరిచిపోలేని మధురానుభూతుల్ని మిగుల్చుతుంది. హ్యారీపోర్టర్, పలు వెబ్‌సిరీస్‌లలో ఈ లొకేషన్లను ఎక్కువ చూపించారు. ఇక సౌతాఫ్రికాలోని నమీబియా సఫారీ రైలు ప్రయాణం గురించి వర్ణించలేము. రెండు వేల కిలోమీటర్లు దట్టమైన అడవుల్లో , చుట్టుపక్కల జట్టువులు, నీటి కొలనులతో దర్శనమిస్తుంది. నదులు, జలపాతాలను దాటుకుంటూ వెళ్లే ఈ ప్రయాణం బాగుంటుంది. ఇలాంటివి మొత్తం ప్రపంచవ్యాప్తంగా పదకొండు ఉన్నాయి. జీవితంలో ఒక్కసారైనా ఇలాంటి ప్రయాణాలు చేసి ఆ అనుభూతిని పొందాలి.

# సిటాడెల్ ప్రీమియర్స్‌లో బిగ్ స్టార్స్.. సమంత స్పెషల్ లుక్!



స్టార్ హీరోయిన్ సమంత తాజాగా నటిస్తున్న వెబ్ సిరీస్ సిటాడెల్. ప్రియాంక చోప్రా రిచర్డ్ మాడాన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సిరీస్ అమెజాన్ సంస్థ గ్రాండ్ గా రూపొందిస్తోంది. అయితే సామ్ నటించి ఓ వెబ్ సిరీస్ ఏప్రిల్ 28వ తేదీన స్ట్రీమింగ్ కు రెడీ కాబోతుంది. రస్సో బ్రదర్స్ సృష్టించిన సైన్స్ ఫిక్షన్ డ్రామా సిటాడెల్ సిరీస్ ను తెలుగు తమిళ్ మలయాళ కన్నడ హిందీ భాషల్లో విడుదల కాబోతుంది. అయితే ఈ వెబ్ సిరీస్ ను ప్రమోట్ చేసేందుకు అందులోని నటీనటులు మేకర్స్ చాలా కష్టపడుతున్నారు. అయితే తాజాగా సిటాడెల్ ప్రీమియర్ షోలను లండన్ లో వేశారు. ఈషోకు ఇండియన్ వెర్షన్ నటీనటులుదర్శకులు హాజరయ్యారు. ముఖ్యంగా సమంత వరుణ్ ధావన్ రాజ్ డీకే లండన్ వెళ్లారు. ప్రియాంక చోప్రాతో కలిసి మరీ ఈ షోను చూశారు. అనంతరం లండన్ లో ఎంజాయ్ చేశారు. అంతా కలిసి ఫొటోలు దిగారు. రెస్టారెంట్ కి వెళ్లి నచ్చిన ఫుడ్ ను ఎంజాయ్ చేశారు. ఈ క్రమంలోనే సమంత ఆ ఫొటోలను షేర్ చేసింది. అందులో వరుణ్ ధావన్ తో కలిసి దిగిన కొన్ని ఫొటోలు ఉన్నాయి. అందులో వరుణ్ బ్లాక్ సీ-త్రూ-టీ-షర్ట్ మ్యాచింగ్ డెనిమ్ షూ జాకెట్ ధరించి అదిరిపోయాడు. సమంత స్టేట్ మెంట్ నెక్ పీస్ బ్లాక్ డ్రెస్సులో మరింత అందంగా ఉంది. అలాగే రాజ్ డీకేతో కలిసి కూడా వీరు ఫొటోలకు ఫోజులు ఇచ్చారు. అందరూ బ్లాక్ అండ్ బ్లాక్ లో చాలా స్టైలిష్ గా కనిపిస్తున్నారు. సామ్ పోస్ట్ చేసిన ఈ ఫొటోలు కాసేపట్లోనే వైరల్ గా మారాయి. ముఖ్యంగా వరుణ్ సమంత ఫొటోలు అయితే అద్భుతంగా ఉన్నాయి. అందులో వారిద్దరూ చాలా క్యూట్ గా కనిపిస్తున్నారు. ఈ ఫొటోలకు నెటిజెన్లు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు.

రాజ్ - డీకే తెరకెక్కిస్తున్న 'సిటాడెల్' వెబ్ సిరీస్.. హాలీవుడ్ షో సిటాడెల్ కు రీమేక్ గా వస్తోంది. ఇందులో వరుణ్ ధావన్ సమంత స్పై ఏజెంట్లుగా కనిపించనున్నారు. సామ్ హెల్త్ బాలేకపోయినప్పటీక షూటింగ్ లో పాల్గొంటుంది. రాజ్ డీకేతో కలిసి పని చేయడం తనకు చాలా సంతోషంగా ఉందని సమంత ఇటీవలే వెల్లడించింది.

# పవర్ స్టార్ ఛాన్స్.. అమ్మడి దశ తిరిగినట్టే..!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలో ఛాన్స్ అంటే ఎవరికైనా సరే అదొక గొప్ప అవకాశం అన్నట్టే. అందులో ఒక అప్ కమింగ్ హీరోయిన్ కి అయితే అది లక్కీ ఛాన్స్ అని చెప్పొచ్చు. అలాంటి క్రేజీ ఆఫర్ అందుకుంది చెన్నై చిన్నది ప్రియాంక అరుల్ మోహన్. నాని గ్యాంగ్ లీడర్ తో తెలుగు ప్రేక్షకులను అలరించిన అమ్మడు శర్వానంద్ తో శ్రీకారం సినిమా కూడా చేసింది. రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వకపోవడంతో ఆమెను లైట్ తీసుకున్నారు. తెలుగులో ఒక మంచి ఛాన్స్ కోసం ఎదురుచూస్తున్న ప్రియాంక మోహన్ కి ఏకంగా పవర్ స్టార్ ఛాన్స్ అంటే అమ్మడి దశ మారినట్టే లెక్క. తమిళ్ లో శివ కార్తికేయన్ తో రెండు సినిమాలు చేసి హిట్ అందుకున్న ప్రియాంక సూర్య తో కూడా స్క్రీన్ షేర్ చేసుకుంది. సూర్య సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల అక్కడ కూడా పెద్దగా అవకాశాలు రావట్లేదు. ప్రస్తుతం కోలీవుడ్ లో ఒక సినిమా చేస్తున్న ప్రియాంక కు పవన్ కళ్యాణ్ ఓజీ మూవీ ఛాన్స్ మంచి బూస్టింగ్ ఇస్తుందని చెప్పొచ్చు. పవన్ సినిమా చేశాక తెలుగులో అమ్మడికి స్టార్ క్రేజ్ రావడం పక్కా సో ఓజీ తర్వాత తెలుగులో కూడా అమ్మడు బిజీ అవుతుందని చెప్పొచ్చు. పవన్ సుజిత్ కాంబోలో వస్తున్న ఒరిజినల్ గ్యాంగ్ స్టర్ మూవీ ఓజీ ప్రాజెక్ట్ పై ఇప్పటికే అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈమధ్య పవన్ అన్నీ రీమేక్ కథలు చేస్తుండటం వల్ల నిరుత్సాహంతో ఉన్న ఫ్యాన్స్ కి సుజిత్ ఓజీ మంచి ఎనర్జీ ఇస్తుంది. అంతేకాదు ఎనౌన్స్ మెంట్ దగ్గర నుంచి పోస్టర్స్ అన్నీ కూడా బీభత్సమైన హైప్ క్రియేట్ చేస్తున్నాయి. తప్పకుండా ఓజీ తో సుజిత్ పవర్ స్టార్ ని ఓ రేంజ్ లో చూపిస్తాడని అర్థమవుతుంది. స్వతహాగా పవర్ స్టార్ అభిమాని అయిన సుజిత్ ఆయన్ను ఎలా ఫ్యాన్స్ చూడాలని అనుకుంటున్నారో అలా చూపించాలని ఫిక్స్ అయ్యాడు. ఈ సినిమాలో కాస్టింగ్ విషయంలో కూడా జాగ్రత్త పడుతున్నారని తెలుస్తుంది. పాన్ ఇండియా రిలీజ్ కాబట్టి బాలీవుడ్ యాక్టర్స్ ని కూడా ఈ సినిమాలో తీసుకుంటారట. పవన్ కళ్యాణ్ నుంచి రాబోతున్న ఓజీ స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ గా నేషనల్ లెవెల్ ఆడియన్స్ టార్గెట్ తో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా ప్రతి అప్డేట్ ఫ్యాన్స్ కి మాంచి కిక్ ఇస్తుంది.

# చెర్రీతో జత కట్టబోతున్న తారక్ హీరోయిన్..!



కబడ్డీ స్పోర్ట్స్ థీమ్తో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా త్వరలోనే ఓ పాన్ ఇండియా చిత్రం రాబోతుంది. ఉప్పెన సినిమాతో తన టాలెంట్ ను ప్రూవ్ చేసుకున్న డైరెక్టర్ సానా బుచ్చిబాబు ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నారు. అలాగే లెజండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించి మరో లేటెస్ట్ అప్ డేట్ వెలుగులోకి వచ్చింది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన ఎన్టీఆర్ 30 సినిమాతో తెలుగు సినీ రంగంలో అడుగు పెట్టబోతున్న అలనాటి అందాల తార శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ నటించబోతున్నారు. జాన్వీకి ఇది రెండో తెలుగు చిత్రం. అధికారికంగా ఈ విషయాన్ని చిత్రబృందం వెల్లడించక పోయినప్పటికీ త్వరలోనే ప్రకటిస్తారని సమాచారం. చెర్రీ పక్కన హీరోయిన్ గా ఈ సినిమా కోసం చాలా మంది పేర్లను పరిశీలించారట. కానీ వారెవరూ సెట్ కారని.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ అయితే చాలా బాగుంటుందని భావించి ఆమె పేరును తెరపైకి తీసుకు వచ్చారట. అంతేకాదండోయ్ ఈ చిత్రంలో రామ్ చరణ్ ద్విపాత్రాభినయం చేయనున్నారట. జాన్వీ కపూర్ ఇందులోని చెర్రీ పాత్రకు లవర్ గా కనిపించబోతుందట. అలాగే రెండో హీరోయిన్ గా సీతారామం బ్యూటీ మృణాళిని ఠాకూర్ ను తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ చిత్రానికి సంబంధించి కానీ నటీనటుల గురించి కానీ ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉండగా.. జాన్వీ కపూర్ కూడా 'శ్రీమంతుడు'తో పేరు తెచ్చుకున్న కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ 30వ సినిమా కోసం పని చేస్తోంది. ఈ సినిమా కోసం ఆమె ఏకంగా 5 కోట్ల రూపాయల రెమ్యునరేషన్ తీసుకుంటోందట. అదే బాలీవుడ్ చిత్రాలకు అయితే 3.5 కోట్లు తీసుకుంటుందట. మరి చెర్రీ సరసన నటించేందుకు ఎంత మేర పారితోషికం తీసుకోనుందో ఈ హాట్ బ్యూటీ. ఏది ఏమైనా రామ్ చరణ్ పక్కన జాన్వీ కపూర్ చాలా బాగుంటుందని చాలా మంది చెబుతున్నారు. మరి చూడాలి ఈమె నిజంగానే చెర్రీతో స్క్రీన్ పంచుకోబోతుందా పంచుకుంటే ఏ రేంజ్ లో అలరిస్తుందనేది.



# సౌత్‌పై మంట పుట్టించే వ్యాఖ్యలు చేసిన తాప్సి

టాలీవుడ్ లో ఝుమ్మంది నాదం సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన పంజాబీ ముద్దుగుమ్మ తాప్సి. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే గ్లామర్ క్వీన్ గా మారిపోయి తరువాత ఎక్కువగా అదే తరహా పాత్రలకి పరిమితం అయిపోయింది. ఆమెకి టాలీవుడ్ లో కమర్షియల్ హీరోయిన్ ఇమేజ్ వచ్చింది. స్టార్ హీరోలకి జోడీ కట్టే ఛాన్స్ లు సొంతం చేసుకుంది. టాలీవుడ్ లో నటిగా తనని తాను ప్రూవ్ చేసుకునే పాత్రలు పెద్దగా రాలేదని చెప్పాలి. పింక్ మూవీతో బాలీవుడ్ లోకి అడుగు పెట్టిన తాప్సికి ఆ మూవీ సూపర్ సక్సెస్ అందించింది. తరువాత వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం లేకుండా ఫిమేల్ సెంట్రిక్ కథలతో సినిమాలు చేస్తూ నటిగా దూసుకుపోతోంది. ఫిమేల్ ఒరియాంటెడ్ సినిమాలకి తాప్సి కేరాఫ్ అడ్రెస్ గా మారిపోయింది.

అయితే ఈ మధ్యకాలంలో ఆమె నుంచి వచ్చిన ఏ మూవీ కూడా కమర్షియల్ సక్సెస్ అందుకోలేదు. మిథాలీరాజ్ బయోపిక్ కూడా డిజాస్టర్ అయ్యింది. అలాగే రష్మి రాకెట్ మూవీ కూడా ఫ్లాప్ అయ్యింది. ప్రస్తుతం ఈ బ్యూటీ హిందీలో షారుఖ్ ఖాన్ కి జోడీగా ఒక సినిమాలో నటిస్తోంది. గతంలో సౌత్ లో హీరోయిన్స్ కి కేవలం గ్లామర్ రోల్స్ కోసం మాత్రమే ఉపయోగించుకుంటారు అని కామెంట్స్ చేసిన తాప్సి మరో సారి అలాంటి వ్యాఖ్యలు చేయడం విశేషం. నటిగా తనని తాను నిరూపించుకునే పాత్ర సౌత్ లో ఒక్కటి కూడా రాలేదని తాప్సి వ్యాఖ్యలు చేసింది. స్టార్ డమ్ వచ్చిన నటిగా తనకి సంతృప్తి దొరకలేదని పేర్కొంది.

తాప్సి చేసిన వ్యాఖ్యలని కొంత మంది నెటిజన్లు తప్పు పడుతున్నారు. స్టార్ డమ్ వచ్చింది కాబట్టి బాలీవుడ్ పిలిచి అవకాశం ఇచ్చింది. లేదంటే నువ్వెవరో కూడా ఎవరికితెలిసేది కాదు అంటూ విమర్శలు చేస్తున్నారు. కొంతమంది తాప్సి వ్యాఖ్యలకి మద్దతు ఇస్తున్నారు. ఒక నటికి సంతృప్తి లభించేది వెండితెరపై తన అద్భుతమైన పెర్ఫార్మెన్స్ కి ప్రశంసలు వచ్చినపుడే. అదే విషయాన్ని తాప్సి ప్రస్తావించారు అంటూ మద్దతు ఇస్తున్నారు.

# దివంగత స్టార్ సినిమా థియేటర్ రిలీజ్‌కు రెడీ



బాలీవుడ్ తో పాటు దేశ వ్యాప్తంగా సినీ ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్న నటుడు ఇర్ఫాన్ ఖాన్. ఏ పాత్రలో నటించినా కూడా విభిన్నంగా కనిపిస్తూ ప్రేక్షకులను అలరించడం ఆయనకు తెలిసిన విషయం. ఎన్నో చరిత్రలో నిలిచి పోయే పాత్రల్లో నటించి ప్రేక్షకుల హృదయాల్లో నిలిచి పోయిన ఇర్ఫాన్ ఖాన్ చనిపోయిన మూడేళ్ల తర్వాత వార్తల్లో నిలిచాడు. చనిపోయిన ఇర్ఫాన్ ఖాన్ నటించిన ది సాంగ్ ఆఫ్ స్కార్పియన్స్ సినిమాను థియేటర్ రిలీజ్ కు సిద్ధం చేశారు. ఈ సినిమాను విడుదల చేయాల్సి ఉన్నా కూడా కొన్ని కారణాల వల్ల వాయిదాల మీద వాయిదాలు వేస్తూ రావాల్సి వచ్చింది. ఇంతలో ఆయన మరణం వల్ల ఇన్నాళ్లు వాయిదా పడింది.

ఎట్టకేలకు ది సాంగ్ ఆఫ్ స్కార్పియన్స్ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాకు అనూప్ సింగ్ దర్శకత్వం వహించగా పనోరమా స్టూడియోస్ మరియు 70 ఎంఎం టాకీస్ బ్యానర్ లు సంయుక్తంగా విడుదల చేయబోతున్నాయి. బీట్రైస్ తిరియట్ సంగీతాన్ని అందించారు. ఇర్ఫాన్ ఖాన్ చనిపోయి మూడు సంవత్సరాలు కాబోతున్నా కూడా ఆయన జ్ఞాపకాలు అలాగే ఉన్నాయి. ఆయన అంటే అభిమానం ఉన్న వారు చాలా మందే ఉన్నారు. ఆయన చివరి సినిమా అవ్వడం వల్ల ఆడియన్స్ పెద్ద ఎత్తున థియేటర్ ద్వారా చూసేందుకు ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

Owner, Editor, Printed & Published: Taili Ramakrishna H.NO: 2-55/5, Izzath Nagar, WS Colony, Near Ramalayam Temple, Kondapur, Serilingampally, Rangareddy 500084. Telangana. Printed at AMULYA PUBLICA-TION & PRINTERS GRAPHICS HNO 2-19/1, DHARMASAGAR, Thatikayala,Hanumakonda, WARANGAL DIST , Telangana, 506151,Warangal, Telangana, 506151. RNI NO TGTEL/25/A1015, Cell: 8008836669.